విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 18 ఆగస్టు 2024   8 పేజీలు

మహిళలకు రక్షణ కల్పించాలి

దోషులను కఠినంగా శిక్షించాలి

బీసీ బాలికల వసతిగృహం వద్ద నిరసన

విశాలాంధ్ర-విజయవాడ: కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన అమానుష ఘటనను ఖండిస్తూ కామాంధులను కఠినంగా శిక్షించాలి మహిళలకు రక్షణ కల్పించే చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎఫ్ఐడబ్ల్యూ విజయవాడ నగర సమితిల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. గుణదలలోని బీసీ బాలికల వసతిగృహం వద్ద శనివారం బాలికలు కొవ్వొత్తుల చేతబట్టి మహిళ లకు రక్షణ కల్పించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు -మిగతా 2 లో ...

కోల్‌కతా ఘటనలు పునరావృతం కాకుండా

కఠిన చట్టాలు చేయాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కోల్‌కతా ఆర్‌జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై జరిగిన ఘటన యావత్ భారతజాతికి తలవంపులు తెచ్చే విషాద దుర్ఘటన అని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. విధుల్లో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా, సామూహికంగా అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసుపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో జూనియర్ వైద్యులు న్యాయపోరాట దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కోల్‌కతాలో మహిళా వైద్యురాలి -మిగతా 2 లో ...

పూడికతీత పనులు వేగవంతం

విశాలాంధ్ర-పెడన: లజ్జ బండ మురికి కాలువలో పూడిక తీత పనులు వేగవంతం చేసి, వరద నీరు ప్రవాహం సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం పెడన మండలంలోని లజ్జబండ మురికి కాలువలో రూ. 7 కోట్లతో జరుగుతున్న పూడికతీత పనులను కృష్ణా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొంకిపూడి లోని లజ్జబండ మురికి కాలువ 15 వ కిలోమీటర్ల వద్ద పంటు మీద ప్రోక్లైనరుతో జరుగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. రేఖా చిత్రం పరిశీలించి లజ్జబండ మురికి కాలువలో పూడిక తీత పనుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డ్రైనేజీ ఈ ఈ విజయలక్ష్మి, డీఈఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా పవిత్ర సంగమం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : దసరా ఉత్సవాలకు ముందుగానే పవిత్ర సంగమం వద్ద నవ హారతులకు ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన అధికారులకు ఆదేశించారు. ఇబ్రహీంపట్నం సమీపంలో కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వద్ద నవ హారతులకు చేయాల్సిన ఏర్పాట్లపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శనివారం దేవాదాయ, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, ఇరిగేషన్, పర్యాటక, పోలీస్, సీఆర్‌డీఏ, ఏడీసీ, ట్రాన్స్‌కో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో ...

రూ. 45 లక్షల విలువైన పోన్ల రికవరీ-3

వృద్ధులు రోడ్లపై వేస్తే చర్యలు -5
నిందితులను కఠినంగా శిక్షించాలి -6
దళితులను ఇబ్బందులకు గురిచేయొద్దు-7

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర-వినుకొండ: విశాఖపట్నంలో సెప్టెంబర్ 1,2,3 తేదీలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి అన్నారు. శనివారం వినుకొండ పట్టణంలోని శివయ్యభవన్లో జరిగిన ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న మనదేశంలో ముంబై నగరంలో ప్ర ప్రథమంగా ఏర్పడి బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టుటకు ఆనాడు జరిగిన మహోజ్వల సం గ్రామంలో సైనికుల వలె పోరాడి -మిగతా 2 లో ...

తాగునీటిపై వాడివేడి చర్చ

జిఎంసి కౌన్సిల్ సమావేశం వాయిదా ...
ఎజెండాలోని 50 ప్రశ్నలపై చర్చ ..

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో నగరంలో జరుగుతున్న తాగునీటిపై వాడివేడి చర్చ జరిగింది. గోరంట్ల వద్ద చేపట్టిన వాటర్ రిజర్వాయర్ పనులు ఎప్పటికి పూర్తి చేస్తారని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. నగరంలోని అనేక ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసే ప్రాజెక్టు నేటికి పూర్తికాకపోవడం శోచనీయమని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంతో పాటు పలువురు కార్పొరేటర్‌లు తాగునీటి సమస్యపై ప్రశ్నించారు. వాటర్ ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యంగా ఉన్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి వాటర్ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోరంట్ల రిజర్వాయర్ విషయంపై ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించాలని కోరగా స్పందించిన మేయర్ త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చట్టాలు చేయాలి

హత్యాచార ఘటన దేశాన్ని కలచివేసిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇండియన్ మెడికల్ కౌన్సిల్(ఐఎంఏ) ఈ నెల 17వ తేది నుంచి 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేతకు ఇచ్చిన పిలుపుకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. నిర్భయ లాంటి అనేక చట్టాలు తెచ్చిన ఇంకా ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం విచారకరమని అన్నారు. పసిబిడ్డల నుంచి ముసలి వారి వరకు ఎక్కడో ఒకచోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి పతనమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పనిచేసే ప్రదేశాలలో సంస్కారవంతమైన ఆలోచనలను తీసుకురావాలని, చెల్లికి వందనం పేరుతో స్త్రీను గౌరవించే సంస్కృతిని విద్యార్థి దశ నుంచే పునాది వేయాలని సూచించారు. దీనిని పాఠ్యాంశాలలో కూడా పొందుపరిచే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో పశుసంస్కృతి పెచ్చరిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

దేవుడిగా కాదు... సాటి మనిషిగా గుర్తించండి:

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా వైద్యులు భారీ శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) గుంటూరు బ్రాంచ్, జూనియర్ డాక్టర్ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన భారీ ర్యాలీకి అనూహ్య స్పందన లభించింది. ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు(ఎలక్ట్) డాక్టర్ నందకిషోర్, ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ మహిళ అధ్యక్షురాలు డాక్టర్ హరిత, లలిత హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.విజయ నేతృతంలో ర్యాలీ జరిగింది. స్థానిక లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ సర్కిల్ నుంచి జీజీహెచ్ వరకు ర్యాలీ కొనసాగింది. దీక్షకు రైతు కూలీ సంఘం, ఏఐవైఎఫ్, ఏబీవీపీ, మహిళా మోర్చా, గవర్నమెంట్ నర్సుల సంఘం మద్దతు పలికాయి. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ వెలగా మహేష్, డాక్టర్ బాలినేని సాయి కృష్ణ, డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు, డాక్టర్ జి.బాబురావు, డాక్టర్ పద్మజ, డాక్టర్ రాధికా రాణి, డాక్టర్ కటకం లావణ్య, డాక్టర్ టి.సేవా కుమార్, డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, గవర్నమెంట్ డాక్టర్స్ సంఘ ప్రతినిధులు డాక్టర్ యశస్వి రమణ, డాక్టర్ వీవీ నారాయణ, డాక్టర్ పి.అనిల్ బాబు, జూడాల సంఘం ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయండి

భారతదేశ కార్మిక వర్గాన్ని ఏకం చేసి ఐక్యంగా నడపటానికి ఏర్పడిన మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, యస్.ఎ. డాంగే, వివి గిరి, ఇంద్రజిత్ గుప్తా, ఏబి. బర్దన్ లాంటి త్యాగధనులు పోరాటయోధులు నాయకత్వం వహించి నడిపించిన సమరశీల పోరాట కేంద్ర కార్మిక సంఘం ఏఐటియుసి మన రాష్ట్రాల్లో డాక్టర్ రాజ బహదూర్ గౌడ్, కే ఎల్ మహేంద్ర, వై విజయకుమార్, పొట్లూరి నాగేశ్వరావు లాంటి వారెందరో నాయకత్వం వహించి కార్మిక వర్గాన్ని నడిపించడం ద్వారా ఈ సంఘం అంచలంచలుగా ఎదిగి అనేక పోరాటాలు సాగించి ఎన్నో విజయాలను సాధించిందన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ మనదేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనకై 104 సంవత్సరాల క్రితం ఏర్పడిన మన సంఘం పోరాటాలు, త్యాగాలు, అణచివేతలు, జైలు జీవితాలు, బలిదానాలతో ఎరుపెక్కిన ఏఐటియుసి కార్మిక ఉద్యోగ వర్గాల ఇతర శ్రమజీవులను కూడగట్టి దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా అమరవీరుల అడుగుజాడల్లో నడుస్తూ కార్మిక వర్గానికి అందుబాటులో ఉంటూ వారిలో చైతన్య స్థాయిని పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. ఏఐటియుసి పల్నాడు జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీకి నాయకత్వం వహిస్తూ 1250 రోజులుగా నిరసన ఉద్యమంలో గుర్తింపు సంఘం గా ముందుండి పోరాడుతున్నాం కార్మిక పక్షపాతిగా ఇంతటి ఘన చరిత్ర కలిగిన మన ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలు 2024 సెప్టెంబరు ఒకటి, రెండు, మూడు తేదీల్లో విశాఖలో జరగనున్నాయని దేశం నలుమూలల నుండి ఏఐటీయూసీకి నాయకత్వం వహించే 600 మంది సభ్యులకు విశాఖ నగరంలో మనం ఆతిథ్యము ఇవ్వవలసి ఉన్నది రాష్ట్ర ఎఐటియుసి నిర్వహించ తలపెట్టిన ఈ బృహత్తర సమ్మేళనాలు జయప్రదం చేయడానికి ముఖ్య భూమిక వహిస్తున్న ప్రజలు శ్రామికులు, కార్మికులు, మేధావులు వాణిజ్య వేత్తలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు సంద్రపాటి సైదా అధ్యక్షత వహించగా ఏఐటియుసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలో జరిగే ఎఐటియుసి సమ్మేళనాలకు కార్మికులంతా కదలికి రావలసిందిగా సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ముఠా కార్మిక సంఘం నరసింహారావు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం సంపెంగుల రాజు, ఏసు పాదం, పచ్చి గొర్ల యేసు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బత్తుల శీను, మోతాదు మస్తాన్, అంగన్వాడి వర్కర్స్ నాయకులు మాచర్ల శారమ్మ, షకీలా, జి సుజాత, ఆర్. వందనం, గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మిక నాయకులు మల్లేశ్వరరావు, ధూపాటి మార్కు తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయికుమార్, మహిళా సమాఖ్య కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ , ఎస్ఎంసీ అధికార ప్రతినిధి జాహ్నవి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తి చేసుకొని 78 సంవత్సరానికి అడుగుపెట్టినప్పటికీ మహిళలకు స్వాతంత్రం రాలేదని ఈ సంఘటన తెలియజేస్తుందన్నారు. కోల్‌కత్తాలో ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కొంతమంది కామాంధులు ఆ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర నాయకులు డి రమణమ్మ, ఎన్ భాగ్యలక్ష్మి, శాంత, సావిత్రి, మణి కుమారి, కె.పద్మ ఎస్ఎంసీ జూడ నాయకులు ధర్మాకర్, నవాజ్ , జాగృతి,అంకిత ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు రంజిత్, జగదీష్, సురేష్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు భద్రత కల్పించాలి : దుర్గాంబ

నానాటికీ విద్యార్థినులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఆడపిల్లలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థిని దారుణంగా హింసించి అత్యాచారం చేసి హత్య చేయటంపై ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక దాసరిభవన్‌లో శనివారం ఆమె మాట్లాడుతూ హాస్పటల్ ఆవరణలోని సెమినార్ హాల్‌లో ఘోరమైన దురాగతానికి పాల్పడటంతో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక కేంద్ర రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బేటీ బచావ్-బేటీ పడావ్ అనే నినాదానికి అర్థం లేకుండా పోయిందని విమర్శించారు. ప్రధాని మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో వైద్య విద్యార్థులకు 75వేల సీట్లు పెంచుతున్నట్లు చెప్పారు. వైద్యురాలి మృతిపై నిరసన తెలుపుతున్న వారికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, విద్యార్థ సమాఖ్య సంఘీభావం తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకులు దుర్గాసి రమణమ్మ, డి.సీతారావమ్మ, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు ఎస్.రంజిత్, కార్యదర్శి ఎ.జగదీష్, ఉపాధ్యక్షుడు అయ్యప్ప పాల్గొన్నారు.

పర్యాటక క్షేత్రంగా పవిత్ర సంగమం

ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాటికి రిపేర్లు నిర్వహించాలని అవసరమైన వాటికి ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా పవిత్ర సంగమ ప్రదేశాన్ని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. దీనిలో భాగంగా నవ హారతులను పునరుద్ధరించి పవిత్ర సంగమ ప్రదేశానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సోమవారం నాటికి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ డా.నిధిమీనా, డీఆర్‌వో శ్రీనివాసరావు, ఆలయ ఇవో రామరావు, ఈఈ ఎల్.రమ, ఆర్ అండ్ బి ఎస్ఈ విజయశ్రీ, ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు, కొండపల్లి మునిసిపల్ కమీషనర్ రమ్యకీర్తన, సీఆర్‌డీఏ సీఈ శివప్రసాద్‌రాజు, ఎంపీడీవో రామకృష్ణనాయక్, ఏపీసీపీడీసీఎల్ ఈఈ శ్రీనివాసరావు, ఏడీసీసీ జేడీ ధర్మజ, ఇబ్రహింపట్నం తహాశీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రయాణికుడిపై ఆటో డ్రైవర్ దాడి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ప్రయాణికుడిపై అర్ధరాత్రి ఆటోడ్రైవర్ దాడి చేశాడు. అతని వద్ద ఉన్న సెల్ ఫోన్, రూ.వెయ్యి తీసుకుని పరారైయ్యాడు. ఈ ఘటన శనివారం సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి చోటుచేసు కుంది. యలమకుదురుకు చెందిన పటాన్ మీరా ఖాన్(35) కరీనంగర్‌లో వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఈనేపథ్యంలో కరీంనగర్‌కు వెళ్లేం దుకు యలమకుదురు నుంచి విజయవాడ బస్టాండ్‌కు చేరుకున్నాడు. మధ్యలో అనా రోగ్యంగా ఉండంతో తిరిగి బస్టాండ్ నుంచి యలమకుదురుకు కీరాయి ఆటో మాట్లా డున్నాడు. బందర్‌రోడ్డులో వచ్చే సరికి ఆటో డ్రైవర్ ఒక్కసారిగా ప్రయాణికుడిపై దాడి చేశాడు.అతని వద్ద ఉన్న సెల్ ఫోన్, రూ.వెయ్యి తీసుకుని పరారైయాడు. ఈ దాడిలో ప్రయాణికుడికి గాయాలైయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటిపై వాడివేడి చర్చ

కార్పొరేషన్ అధికారులు అడుగడుగునా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ బీఆర్ స్టేడియం అభివృద్ధిపై కార్పొరేషన్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్టేడియంను అభివృద్ధి చేయడం వలన జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్టేడియం అభివృద్ధికి తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఎజెండాలోని 50 ప్రశ్నలపై జరిగిన చర్చ జరిగింది. వాయిదా పడింది. మంగళవారం మిగిలిన ప్రశ్నలు, ప్రతిపాదనలు, ప్రియాంబుల్స్ పై జరగనున్న కౌన్సిల్ సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన అనంతరం ఎక్స్‌అఫిషియో సభ్యుల హోదాలో తొలిసారి కౌన్సిల్ సమావేశాలకు హాజరైన నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులను టీడీపీ, జనసేన కార్పొరేటర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్‌లు డైమండ్ బాబు, సజీల, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

'వికసిత ఆంధ్ర'కు అనుగుణంగా ప్రణాళిక

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : వికసిత ఆంధ్రప్రదేశ్ వృద్ధిరేటు లక్ష్యలు సాధించడానికి జిల్లా మండల స్థాయిలో ఆర్తిక సామాజిక ప్రణాళికలు సిద్ధం చేయడానికి శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మీకోసం సమావేశ హాలు నందు వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 29 నాటికి ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే ప్రాథమిక లక్ష్యంతో ప్రతి జిల్లా విజన్ ప్లాన్‌లను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశంచిందన్నారు. దీనికోసం రాబోయే 5 సంవత్సరాలకు బలాలు, సంబందిత ప్రాంతాలు, వృద్ధి, అభివృద్ధి చెందుతున్న రంగాలను స్పష్టంగా గుర్తించి జిల్లా ప్రణాళికను కలిగి ఉండాలన్నారు. ప్రతి జిల్లా ఇలాంటి విజన్ ప్లాన్‌లను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా విభాగం నీతి ఆయోగ్ మద్దతుతో పత్రాన్ని సిద్ధం చేస్తోందన్నారు. ఇదే విదంగా జిల్లా స్థాయిలో జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలన్నారు.ఇప్పటికే గుజరాత్ రాష్ట్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను నమూనాగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సిపిఓ జి. గణేష్ కృష్ణ, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ, వికసిత్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంట్ చేయడంలో విధివిదానాలు, నమూనా టెంప్లెట్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ ఆనంద్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ డా. గీతాబాయి, డీఎస్ఓ వి. పార్వతి,మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బార్‌లో వ్యక్తి మృతిపై విచారణ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక అజిత్‌సింగ్ నగర్‌లోని ఓ బార్‌లో మద్యం సేవిస్తూ మృతి చెందిన నాగేశ్వరరావు ఘటనపై విచారణ చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బార్ ఎదుట సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు మాట్లాడుతూ మద్యం సేవించి మృతి చెందిన కండ్రిక ప్రాంతానికి చెందిన వ్యక్తి కల్తీ మద్యం సేవించాడా? ఇతర కారణాలు ఉన్నాయనేది విచారించి నిజానిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కల్తీ మద్యం వల్లనే అయితే అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ మద్యంలో పేదల ప్రాణాలు హరిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం నాసిరకం మద్యం స్థానంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేలా మంచి మద్యం తీసుకురావాలన్నారు. గతంలో మద్యపాన నిషేధం అమలు చేయని వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కొత్త మద్యం పాలసీని తీసుకురావాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు మద్యం విక్రయాలను యధేచ్ఛగా చేస్తున్న వారిపై ఎక్సైజ్ శాఖ వారు ప్రేక్షకపాత్ర వహించడం శోచనీయం అన్నారు. నిరసన కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు లింగాబతుల శివ కుమార్, కంది ఆదినారాయణ, పాపారావు, గురవయ్య, నాగరాజు, ఉమామహేశ్వరరావు, శెట్టి గారు, కన్నమ్మ, రాజ్యలక్ష్మి, షేక్ నన్నేబి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా వైద్య కళాశాలలో జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ, విస్సన్నపేటలో శనివారం వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రం నుంచి ఆరంభమైన ఈ ప్రదర్శన గాంధీబొమ్మ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలకత్తా ఘటనలో సమగ్ర విచారణ చేపట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ వైద్యుల నిరసన

విశాలాంధ్ర-గుడివాడ : ఐఎంఏ దేశవ్యాప్త బందుకు పిలుపులో భాగంగా గ్రామీణ వైద్యులు నల్ల రిబ్బన్‌ల కట్టి నిరసన తెలిపారు. శనివారం స్థానిక నెహ్రుచౌక్ సెంటర్‌లో ఫెడరేషన్ ఫెంపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ నందూరి ఉమాశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ఫెడరేషన్ ఫెంపా అధ్యక్షులు జి.ఎస్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎంఏ దేశవ్యాప్త బందుకు ప్రధమ చికిత్సా కేంద్రాలను 24 గంటల బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల ఏరియా గౌరవాధ్యక్షుడు మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, వైద్యులు పాల్గొన్నారు.

మహిళా డాక్టర్‌పై అఘాయిత్యానికి నిరసన

విశాలాంధ్ర- కంచికచర్ల: కోల్ కత్తా లో లేడీ డాక్టర్ పై ఇటీవల జరిగిన దారుణ సంఘటనపై కంచికచర్ల వైద్యాధికారులు నిరసన తెలుపుతూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె మధురిమ మెడికల్ ఆఫీసర్,కంచికచర్ల, డాక్టర్ జెస్సీ లివింగ్ ఫెయిత్, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

నేరస్తులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌనికపై అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దివిసీమ ఏరియా ఆర్.ఎం.పి వైద్యుల కార్యదర్శి ఎల్ కోటేశ్వరరావు కోరారు. ఐఎంఏ పిలుపుకు సంఘీభావంగా, రాష్ట్ర పెడరేషన్ ఇచ్చిన సూచనల మేరకు గ్రామీణ వైద్యులందరూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను శనివారం బంద్ చేయాలని జిల్లా అధ్యక్షులు బి వెంకటరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాంబాబుల పిలుపునను సరించి దివిసీమ ఏరియాలోని గ్రామీణ వైద్యులు బంద్ పాటిస్తున్నట్లు జిల్లా కమిటీ సలహా మండలి చైర్మన్ బడే భవన్నారాయణ, దివిసీమ ఏరియా కార్యదర్శి కె ఎల్ కోటేశ్వరరావు తెలిపారు.

మాకులవారిపాలెంలో గంగానమ్మవిగ్రహ ప్రతిష్ట.

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం మంత్రి పాలెం శివారు మాకులవారి పాలెం లో శనివారం నిర్వహించిన శ్రీ గంగానమ్మతల్లి, పోతురాజు స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మేళ తాళాల మధ్య మంత్రోచ్చారణలమధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఆయనతోపాటు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, టిడిపి నేతలు గ్రామ శాఖ అధ్యక్షుడు వేమూరు రజనీకాంత్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, జొన్నలగడ్డ రాజా,నెర్సు చంద్రశేఖర్, బుజ్జి, జొన్నలగడ్డ మోహన్ రావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుమార్ రాజాను, నన్నపనేని వీరేంద్ర పూలదండలతో శాలువాలతో సత్కరించారు. తొలుత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సర్పంచ్ పంది కృష్ణ దంపతులు పాల్గొని పూజారి కార్యక్రమాలు నిర్వహించారు

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : సెప్టెంబర్ 1, 2, 3 విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా నాయకులు లింగంఫిలిప్ అన్నారు. శనివారం మచిలీపట్నంలో మోదుమూడి శ్రీహరిరావు భవనంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థల పునః పంపిణీ ద్వారానే సమ్మిళిత అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆధునిక దేవాలయాలైన ప్రభుత్వ రంగ సంస్థలయిన ఎయిర్పోర్ట్ లు, ఎయిర్లైన్స్, బిఎస్ఎన్ఎల్, రైల్వే, డిఫెన్స్, బ్యాంకులు, ఎల్ఐసి, ఆయిల్, గెయిల్, నాల్కో, టెల్కో ఒక్కటి కాదు అన్ని ప్రైవేట్ పరం చేయడమే మోదీ మేనియా అని అన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ప్రధాన డిమాండ్లు అయిన వైజాగ్ స్టీల్ను సెయిల్ లో విలీనం చేయాలని, 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కాంట్రాక్టు వ్యవస్థ రద్దుచేసి ఉద్యోగస్తుల జీతాలు పెంచాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులం దరికీ ఈఎస్ఐ మరియు పిఎఫ్ తో కూడిన భద్రతా బోర్డును ఏర్పాటు చేయాలన్న డిమాండ్లతో సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ పట్నంలో రాష్ట్ర ఏఐటీయూసీ, మరియు విశాఖ జిల్లా సమితి నిర్వహించతలపెట్టిన బృహత్తర సమ్మేళనాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు. కార్యదర్శి ఒంటి పులిలక్ష్మణరావు, ఎం గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

లీలకృష్ణకు గ్రేడ్-2 కార్యదర్శిగా పదోన్నతి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న కాడి లీలకృష్ణ కు గ్రేడ్-2 కార్యదర్శి గా పదోన్నతి లభించింది. ఈ పదోన్నతిలో భాగంగా లీలకృష్ణను నందివాడ మండలంలోని దిండిగానిపూడి గ్రేడ్-2 కార్యదర్శిగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లీలకృష్ణ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల పరిషత్ అధికారిణి డి. కృష్ణవేణి శాలువాతో లీలకృష్ణను సన్మానించి జ్ఞాపికను అందించి శుభాకంక్షలు తెలిపారు.

సైలెన్సర్లు మార్చితే చర్యలు

విశాలాంధ్ర-విజ యవాడ (క్రైం): ద్విచక్రవాహనాదారులకు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరికలు చేశారు. కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పులు చేయకూడదని డీసీపీ చక్రవర్తి స్పష్ట చేశారు. శనివారం విజయవాడ బందర్‌రోడ్డులోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను కాకుండా ఒక వేళ మార్పు చేస్తే వాహనదారుడితో పాటు మార్పున చేసిన మెకానిక్‌పై కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా బైకుల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని చెప్పారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏడీసీపీ డి.ప్రసాద్, ఏసీపీలు, సీఐలు, వీడు స్వచ్ఛంధ సంస్థ నిర్వహకులు శ్రీవాసు, తదితరులు పాల్గొన్నారు

ఆసుపత్రి అభివృద్ధికి నూతన కమిటీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట సామాజిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు నూతనంగా నియమించి, బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు చైర్మన్‌గా వ్యవహరించే మరో ఆరుగురితో కూడిన ఈ కమిటీలో తహశీల్దారు లక్ష్మీకల్యాణి, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, ఆసుపత్రి సూపరింటెండెంట్ చక్రవర్తి సభ్యులుగా ఉంటారు. వీరితోపాటు మరో ముగ్గురిని నామినేట్ చేసి, సభ్యులుగా నియమిస్తారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వడ్లమూడి చంటి, తెలుగుమహిళ మండల కమిటీ అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి, టీడీపీ యువజన విభాగం నాయకుడు మురుగుల ప్రసాద్‌లను నూతన కమిటీ సభ్యులుగా నియమించారు.

పోరాటానికి కమిటీ :

మహాకూటమిగా అధికారంలోకి వచ్చిన టీడీపీ నాయకులు తమ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుండటంపై జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విస్సన్నపేట సామాజిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ నియామకంపై కనీస సమాచారం ఇవ్వకపోవటమే కాక, సామాజిక న్యాయం పాటించలేదని ఆరోపించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై పోరాటం సాగించే దిశగా తమ పార్టీ సామాజిక ఆరోగ్యకేంద్రం సమస్యల పరిష్కార పోరాటకమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో తమ పార్టీకి చెందిన అడపా శ్రీనివాసరావు, మద్రిబోయిన మహేష్, సప్పరపు మౌనికలను నియమిస్తున్నట్లు జనసేన మండలపార్టీ అధ్యక్షుడు షేక్ యాసిన్ ప్రకటించారు.

అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షించాలి : కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర అధికారులను ఆదేశిం చారు. అన్నా క్యాంటీన్ల నిర్వాహణపై కమిషనర్ శనివారం సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని 11 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షించేందుకు నియమించిన 11 మంది నోడల్ ఆఫీసర్లను, 11 మంది పరిశీలన ఆఫీసుర్లు పర్యవేక్షిస్తుండాలన్నారు. అన్న క్యాంటీన్లలో వసతులు, సమస్యలను సంబంధిత అధికారులకు తెలిపి 15 నిమిషాల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం పరిశీలన అధికారులకు క్యాంటీన్లలో కల్పించిన సదుపాయాల్లో సమ స్యలు గమనిస్తే తక్షణం తెలపాలన్నారు. హెచ్‌బీ కాలనీ, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ అన్న క్యాంటీన్‌లకు నోడల్ ఆఫీసర్‌గా డీఈఈ సతీష్‌కుమార్, పరిశీలన అధికారులుగా వెల్ఫేర్ సెక్రెటరీలు రమ్యకృష్ణ, సురేష్, గాంధీజీ మహిళా కళాశాల అన్న క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా టీపీఎస్ ప్రసాద్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ అశోకరాణి, ధర్నా చౌక్ అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్‌గా ఏఎంహెచ్‌వో డాక్టర్ రామకోటేశ్వరరావు, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ రామకృష్ణ, బావజీపేట అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్‌గా షేక్-వెల్ఫేర్ సెక్రెటరీ కాసింబి, ఈఈ శ్రీనివాస్, అయోధ్య నగర్ అన్న క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా ఏసీపీ జగదీష్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ రాంబాబు, సింగ్‌నగర్ అన్న క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ ప్రభాకర్‌రావు, ఏపీఎస్ఆర్ఎంసీ హై స్కూల్ అన్న క్యాంటీన్ నోడల్‌ఆఫీసర్‌గా ఉమామహేశ్వరి, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, రాణిగారితోట అన్న క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా డీసీపీ జుబిన్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ పద్మా, నేతాజీ బ్రిడ్జి వద్ద సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా డీఈఈ ప్రవీణ్ చంద్ర, పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ జస్వంత్, పటమట హై స్కూల్ వద్దగల అన్నా క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా ఎస్ఎస్ సలీం అహ్మద్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ రాగిణి నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అన్న క్యాంటీన్ నివేదికను అందజేస్తారని తెలిపారు.

ఫోన్ల రికవరీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : సుమారు రూ.45 లక్షల విలువైన 390 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించారు. శనివారం పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గంగాధర రావు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ ప్రత్యేక చొరవతో దొరకదు అనుకున్న ఫోన్లను సిసిఎస్ డీఎస్పీ ఐటీ కోర్ సిబ్బంది సాయంతో టీమ్స్‌గా ఏర్పాటు చేసి రికవరీ చేశారు. బందరు సిసిఎస్ ద్వారా 92, గుడివాడ సిసిఎస్ ద్వారా 202, పెనమలూరు సిసిఎస్ ద్వారా 96 సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. ఎంఎంటిఎస్ ద్వారా పోగొట్టుకున్న , చోరీకి గురైన ఫోన్లను అతి తక్కువ కాలంలోనే రికవరీ చేసి బాధితులకు కృష్ణాజిల్లా పోలీసులు అందించారు. వాట్సప్ నెంబర్‌కు హాయ్ లేదా హెల్ప్ అని మెసేజ్ పెట్టి మొబైల్ ఫోన్‌కు సంబందించిన వివరాలు పంపితే పోగొట్టుకున్న మొబైల్‌ను రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. ఫోను పోయిన వారు తప్పనిసరిగా ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు ఎస్పీ గంగాధర్, పోలీసు అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్‌పి సుభాష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ మోజేష్, రమణమ్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Jyoti Anand Babu (Old Name), S/o. Yesuratnam, R/O- D.No.15-118, Christianpeta, Gannavaram Village, Gannavaram Mandal, Krishna District, A.P. I Changed my name to **Anand Babu Jyothi** (New Name) Hence forth I will be known as **ANAND BABU JYOTHI**

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) Cum జుడీషియనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేటు వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 31/2023

బిట్వీన్

చాట్ల సురేష్‌కుమార్ - వాది

అండ్

చాపరి రాజయ్య - ప్రతివాది

సమన్ టు :

చాపరి రాజయ్య, తండ్రి మల్లయ్య

వయస్సు : 51 సం။లు, రైల్వే ఉద్యోగి, R/o గంగినేనిపాలెం గ్రామం, జి.కొండూరు మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా (ఏపీ)

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు ద్వారాను, రిజిష్టరు పోస్టుద్వారాను మీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపించినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది. కాబట్టి మీరు ది. **23-08-2024**వ సం॥రం తేదీన ఉదయం గం. **10.30** ని॥లకు లగాయతు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానింబడునని తెలియజేయడమైనది.

వేంద్ర గోపాలకృష్ణారావు
అడ్వకేట్, భీమవరం
సెల్ : 9440174565

భీమవరం : తేది : 16-08-2024

పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు పాటుపడదాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు జర్నలిస్టులంతా ఐకమత్యంతో కృషి చేయాలని, జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల సాధనలో దేశంలోనే ఏపీయూడబ్ల్యూజే రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే యూనియన్ 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్ వద్ద యూనియన్ పతాకాన్ని అయన ఆవిష్కరించారు. అనంతరం నిర్మల హృదయ భవన్‌లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులను ఉద్దేశించి జనార్ధన్ మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఏపీయూడబ్ల్యూజేకి ఉందన్నారు. విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్, విజయవాడ యూనిట్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు,ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ రమణా రెడ్డి ,నేషనల్ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, ఎన్.సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.రామారావు,సామ్న విజయవాడ అధ్యక్షులు ఎంవీ సుబ్బారావు,యూనియన్ నేతలు టి.శివరామకృష్ణ, సి.శ్రీనివాస కుమార్,ఆకుల తిరుమలరావు, జి.రఘురాం, సురేష్, దారం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో..

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనియన్ నాయకులు ఏపీయూడబ్ల్యూజే జెండాను ఎగురవేశారు. కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే రంగమే మీడియా రంగమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కిషోర్ బాబు, ప్రకాష్ రావు, సుబ్రహ్మణ్యం, లాజర్, నాగరాజు, రామకృష్ణ, కౌసర్, శశి, షరీఫ్, అశోక్ కుమార్, జాషువా, చక్రవర్తి, రఫీ, సాయి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం జర్నలిస్టులు సమస్యలు పరిష్కరిస్తా నని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. శనివారం ఏ పి డబ్యూజె 67వ వార్షికోత్సవం సందర్భంగా గన్నవరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జెండాను వేగురవేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినా 11 ఏళ్లకే ఈ యూనియన్ ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ధనియాల అప్పారావును దూసల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు. దొంతు చిన్న, వైఎస్ యంపీపీ కొమ్మరాజు సుధీర్, యంపిటిసి సభ్యులు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరవు, వైఎస్ సర్పంచి పాలడుగు నాని, కసర్నేని రంగబాబు, శ్రీను స్వామి, మేడిపల్లి రామా,జర్నలిస్టులు పాల్గొన్నారు.

తిరువూరులో...

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ 67వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిధిగా సిఐ కె గిరిబాబు పాల్గొన్నారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు సి ఐ గిరిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ గార్గేయి చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. సీఐ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసి సాధించిన ఘనత ఏపీయూడబ్ల్యూజేకు దక్కుతుందని తెలిపారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగం గా సేవ కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందించిన 2వ వార్డు ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షాహిన్ భాయ్, షాదీఖానా ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ కు స్థానిక మీడియా సోదరులు ధన్యవాదాలు తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రగ్స్ యువత భవితకు శాపం : సీఐ

విశాలాంధ్ర-వీరులపాడు: యువత డ్రగ్స్‌కి అలవాటుపడితే వారి భవిత అంధకారంలోకి వెళ్తుందని సెబ్ స్టేషన్ సీఐ బి సత్యన్నారాయణ విద్యార్థులకు తెలిపారు. యాంటి డ్రగ్స్ 100 రోజులలో భాగంగా డ్రగ్స్ నుంచి విద్యార్థులను, యువతను చైతన్య పరచుటకు పొన్నవరం గ్రామ పరిధిలో గల అక్షర డిగ్రీ కళాశాలలో యంటీ డ్రగ్స్ ప్రోగ్రామ్ శనివారం నిర్వహించి హోర్డింగ్ ని ఏర్పాటు చేశారు.విద్యార్థిని విద్యార్థులతో అసెంబ్లీ ఏర్పాటు చేసి డ్రగ్స్ వాడక నిరోధంపై అవగాహన కల్పించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ నేతృత్వంలో అధ్యాపకులతో కలిసి యాంటీ డ్రగ్ కమిటీ ని ఏర్పాటు చేసినట్లు సెబ్ సీఐ బి.సత్యన్నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాపారావు, కాలేజ్ కరెస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, సెబీ ఎస్సై లు ఎన్. కళ్యాణి, వై నాగేంద్ర, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో 'పొలంబడి' : ఏవో మురళీకృష్ణ

విశాలాంధ్ర-ఘంటసాల: శ్రీకాకుళంలో ఏఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ సాగు పద్ధతులపై శిక్షణ ఇవ్వడం - విత్తనం నాటటం నుండి విక్రయం వరకూ శాస్త్రీయ పంట సాగు పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మమ్మనేని రవి ప్రసాద్, వి.ఏ.ఎ. లు, దయానా, సుగ్గున ఫవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మొవ్వహైస్కూల్లో సబ్జెక్టు కాంప్లెక్స్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ జెడ్పీ హైస్కూల్లో లెక్కల ఉపాధ్యాయులకు శనివారం ఒకరోజు శిక్షణను నిర్వహించారు. మొవ్వ, గూడూరు, పామర్రు మండలాలలోని జిల్లాపరిషత్ హైస్కూల్స్, ఎంపియుపి పాఠశాలలలోనిలెక్కల ఉపాధ్యాయులు (స్కూల్ అసిస్టెంట్లు) 52 మందికి 46 మంది హాజరైనారు. రిసోర్స్ పర్సన్స్ కే వాహిని (కోసూరు), వెంకటేశ్వరరావు (పామర్రు), ఎస్. శరద్రమణి(గూడూరు), స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి కె ఎం విడి రాంబాబు, సి ఆర్ పి చలమలశెట్టి శ్రీమన్నారాయణ లు పాల్గొన్నారు.

రహదారి మర్మమతులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వలో ప్రధాన రహదారిపై ప్రమాదాలకు నిలయంగా మారినభారీగోతులనుసర్పంచ్ తూము పూర్ణచంద్ర రావు, పాలకమండలి సభ్యుల చొరవతో పంచాయితీ నిధులతో పూడ్చించారు. ప్రభుత్వ మద్యం దుకాణం దగ్గర నుంచి న్యాయస్థానం వరకు రోడ్డుపై గోతులను ప్రొక్లైన్‌తో మరమ్మతులు చేశారు.

యూనివర్సిటీకి మరమ్మతులు : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ యూనివర్సిటీ కి సంబందించిన ప్రహరీ గోడ కు మరమత్తులు చేయకపోవటం యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద సుందరీకరణ సరిగా లేకపోవటం పై గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అసహనం వ్యక్తం చేశారు . శనివారం ఆయన యునివర్సిటీ నీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎమ్మార్వో శివయ్య, యూనివర్సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

2టౌన్ సిఐ నాగప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ టుటౌన్ స్టేషన్ హౌస్ అఫిసర్‌గా సిహెచ్. నాగప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో నాగప్రసాద్ చల్లపల్లి సిఐగా ఇప్పటివరకు విధులు నిర్వహించి బదిలీపై గుడివాడ టూటౌన్ సిఐగా వచ్చారు.

పమిడిముక్కల సి.ఐ.గా చిట్టిబాబు

విశాలాంధ్ర-పమిడిముక్కల: పమిడిముక్కల సీఐగా వై.చిట్టిబాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన యం.కిషోర్‌బాబు విజయవాడ నాలగవ స్టేషన్ ట్రాఫిక్‌కి బదలీ అయ్యారు. చిట్టిబాబు మాట్లాడుతూ కాకినాడ నుండి బదిలీ అయినట్లు, ఈ మండలంపై అవగాహన ఉందని సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు అందరూ సహకరించాలని తెలిపారు.

దివ్యాంగురాల వివరాలు సేకరణ

విశాలాంధ్ర - గుడివాడ : అతి తీవ్రత కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్ద అందిస్తున్న ప్రత్యేక విద్యను కృష్ణాజిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త ఎస్.రాంబాబు పర్యామరించారు. శనివారం స్థానిక టైలరింగి బజార్‌లోని ప్రతేక విద్యను అభ్యసిస్తున్న ధూళిపాటి కొందనికా గృహాన్ని జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త ఎస్.రాంబాబు,సెక్టోరియల్ ఆఫీసర్స్ నగేష్, సుభానిలు దివ్యంగురాలు ఇంటిని దర్శించి పరిశీలించి, తల్లిదండ్రులకు ప్రత్యేక విద్య గురించి తగు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఎం.కె నీలాంబరం ఎస్.కె ఫాజిల్లా పాల్గొన్నారు.

హైస్కూల్లో ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర-కూచిపూడి : ఎలిమెంటరీ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యాబోధన ను నైపుణ్యం తోసులభ పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చేయాలనిమొవ్వమండల విద్యాశాఖ అధికారిణి -2 కే శ్రీలక్ష్మి పేర్కొన్నారు. కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన మొవ్వ మండలంలోని ఎలిమెంటరీ పాఠశాలలో 50 శాతం మందిఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఈనెల27వ తేదీ నుంచి నిర్వహించే ఫార్మటివ్-1 పరీక్షలకు తీసుకోవాల్సి చర్యలపై సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు తాతా సమర్పణరావు,కంచర్ల ఆంజనేయులు ఉపాధ్యాయులతో పాటు పాల్గొన్నారు.

పుస్తకాలు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కూచిపూడి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐదు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు 14 వేల రూపాయల విలువ గల నోట్ పుస్తకాలు పెన్నులు, రంగు పెన్సిళ్ళు,పెన్సిళ్ళకిట్లను పంపిణీ చేశారు. పెదపూడి ఎంపీ యూపీ పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులు 51 మందికి వీటిని పంపిణీ చేశారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు కంచర్ల నిర్మలమానవతా సంస్థ చైర్మన్ పిట్టుశ్రీనివాసరావు, అధ్యక్షుడు తాళ్లూరి మోహన్ కుమార్, డైరెక్టర్లు పాగోలురమేష్ బాబు, పసుమర్తి శ్రీలక్ష్మి, పసుమర్తిఫణి, సి ఆర్ పి తాతా సమర్పణరావు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ట్యాంక్, మైక్ సెట్ వితరణ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ గా పనిచేస్తూ ఇటీవల రిటైర్మెంట్ అయిన సూరపనేని లక్ష్మీ కుమారి సేవ దృత్పదం, దాతృత్వంతో విద్యార్థులకు మంచినీటి సరఫరా నిమిత్తం 1000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ రూ 25,000లు ఖరీదు గల పర్యావరణ పరిరక్షణ నిమిత్తం పాఠశాలలో మొక్కలు నాటుటకు రూ7,000 విలువగల మొక్కలు ఉచితంగా అందజేశారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ పీఎస్ గా పని చేస్తూ ఇటీవల వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిన బెజవాడ నాగమల్లేశ్వరరావు పాఠశాలకు సేవా దృక్పథంతో రూ.14,000లు విలువగల మైక్ సెట్ అందజేయడం జరిగిందని హెచ్ఎం వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి పద్మావతి, ఎస్ కరుణకుమార్, పి.సత్యనారాయణ, వి సాంబశివరావు, పీఎస్ సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఫత్తేలంక వక్ఫ్ భూములను సర్వే చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఫత్తేలంక లోని రైతుల ఆక్రమణలో ఉన్న ఎ.32.69 సె,, వక్ఫ్ భూములను సర్వే చేయించాలని జిల్లా వక్ఫ్ బోర్డు అధికారి జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ ను ఆదేశించారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఫత్తేలంక గ్రామంలో సర్వే నెంబర్ 21, 22/1నుంచి 22/4 మరియు 26 వరకు గల భూమి మొత్తం ఎ.32.69 సె,, రైతులు ఆక్రమణలో వున్నదని 29/7/24 న జిల్లా కలెక్టర్ పబ్లిక్ గ్రీవెన్స్ లో జంపాన ఫిర్యాదు చేశారు.దీనిపై సదరు భూమిని సర్వే చేయించాలని వక్ఫ్ బోర్డు అధికారి జి.శ్రీదేవి జిల్లా సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ని ఆదేశించారని శ్రీనివాస గౌడ్ తెలిపారు.

రేపు రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవారం : ఈ నెల 19న గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. సోమవారం ఉదయం10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్తామని అన్నారు. ఆయన మాట్లాడుతూ విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, కృష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారు. రిటర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డిజిటల్ బోధనపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాలలో జరుగుతున్న ఉర్దూ పాఠశాలల సముదాయ శిక్షణా కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష సహాయ ప్రాజెక్టు అధికారి జి.విజయలక్ష్మి శనివారం సందర్శించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందువలన ఉపాధ్యాయులు డిజిటల్ బోధన పట్ల అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి డిజిటల్ బోధన ద్వారా కృషి చేయాలని అన్నారు. గుంటూరు ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణ ద్వారా తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకో వాలని, విద్యార్థులందరికీ అర్థమయ్యే విధంగా వినూత్న తరహాలో బోధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిద్దిక్, సెక్రటరీ షాజహాన్, సమగ్ర శిక్ష ఏఎస్ఓ జయశంకర్, సీఆర్‌పీ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకొనుటకు ఇంటింటి సర్వే కార్యక్రమం జరుగుతుందని మంగళగిరి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారిని ఏ.లక్ష్మీ కుమారి తెలిపారు. శనివారం మంగళగిరి తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునుటకు ఫారం-6, ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే ఫారం-7తో తెలియజేయాలని కోరారు. ఈ నెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వచ్చి సర్వే కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గోవాడ దుర్గారావు, మునగాల మల్లేశ్వరరావు, గోలి సాంబశివరావు, కె.రాకేష్ జి.సతీష్, కె.సుబ్బారావు పాల్గొన్నారు.

రేపు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నల్లపాడు రోడ్డు సాయి నగర్‌లోని శ్రీ మహాగణపతి శ్రీ కుమారస్వామి సహిత శ్రీ చౌడేశ్వర చంద్రశేఖర సమన్విత శ్రీ చక్రాలయంలో

ఈ నెల 19వ తేదీన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ కృతువు, కళ్యాణ మహోత్సవం వైభవపేతంగా జరగనున్నాయని

ఆలయ సర్వాధికార ప్రతినిధి శ్రీశ్రీశ్రీ విశ్వంభరానందగిరి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా 17వ తేదీ నుంచి మూడు రోజులపాటు కళ్యాణ వైభవ పూజలు జరగనున్నాయన్నారు. శ్రీ వశిష్ఠ హర రామ జన యజ్ఞ ఆశ్రమ పీఠాధిపతుడు శ్రీశ్రీశ్రీ ప్రణవానందగిరి స్వామి ఆశీస్సులతో ఆలయ శాశ్వత ధర్మకర్త కొమ్మన నరసింహారావు పర్యవేక్షణలో

ఈ కార్యక్రమాలు జరుగుతాయని, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర రావు, స్థానిక శాసనసభ్యులు గల్లా మాధవి, వివిధ రంగాల ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

వ్యర్థాలు రోడ్లపై వేస్తే కఠిన చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరంలోని ప్రధాన మార్కెట్ల నుంచి ఉత్పన్నమయ్యే వ్యర్థాలను రోడ్ల మీద వేయకూడదని, ప్రజారోగ్యం దృష్ట్యా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివా సులు స్పష్టం చేశారు. నందివెలుగు రోడ్ విస్తరణ పనులు, బాలాజీ నగర్, కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్, రైతు బజార్, ఆనంద పేట తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పొన్నూరు రోడ్, ఏటుకూరు రోడ్లోని గార్బేజ్ డంపింగ్ పాయింట్స్‌ని శనివారం పరిశీలించారు. తొలుత కమిషనర్ కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్, రైతు బజార్లను పరిశీ లించి అక్కడి వ్యాపారులతో మాట్లాడుతూ మార్కెట్ల నుంచి వచ్చే వ్యర్థాలను రోడ్ల మీద వేయడం వలన, వాటిని తొలగించడంలో జాప్యం జరిగితే దుర్గంధం వచ్చి ప్రజా రోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మార్కెట్ల నుంచి వచ్చే వ్యర్థాలను కమర్షియల్ వ్యర్థాల సేకరణ వాహనాల ద్వారా తొలగించాలన్నారు. వ్యాపారస్తులు వ్యర్థాల నిర్వహ ణకు సహకరించాలని, ఇష్టానుసారం రోడ్ల మీద వేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టంచేశారు. కొల్లి శారద హోల్ సేల్ మార్కెట్‌లో ఆశీలు వసూళ్ల టెండర్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నందివెలుగు రోడ్ విస్తరణలో భాగంగా జీఎంసీ తరుపున చేపట్టాల్సిన పనుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్ నిర్మాణ పనుల ను వెంటనే ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం పొన్నూరు రోడ్, ఏటుకూరు రోడ్‌లోని డంపింగ్ యార్డ్‌లను పరిశీలించి ప్రతి రోజు వస్తున్న వ్యర్థాల వివరాలు, జిందాల్‌కి పంపుతున్న వ్యర్థాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను ప్రజలు తడి పొడిగా తమ ఇళ్ల వద్దనే విభజన చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. డంపింగ్ యార్డ్‌లో ప్రతి రోజు వస్తున్న వ్యర్థాలను ప్రాంతాల వారీగా ఎంత వస్తుంది రికార్డ్ చేయాలన్నారు. ఏటుకూరు రోడ్‌లోని వీధి కుక్కల ఏబీసీ సెంటర్‌ని పరిశీలించి, రోజువారీ చేసే ఏబీసీలు పెంచాల ని, ఆపరేషన్ చేసిన వీధి కుక్కలు కోలుకునే వరకు సెంటర్ లోనే ఉంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పర్యటనలో డీఈఈ శ్రీధర్, శానిటరీ సూపర్‌వైజర్ ఆయుబ్ ఖాన్, ఏఈ సునీల్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సలాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎం.ఐజాక్, ఏడుకొండలు శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

24న విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్నాతకోత్సవం

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ, గౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ దొంతినేని శేషగిరి రావు, హైదరాబాద్‌లోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వరరావు, ఇండియన్ కంపోజర్ అండ్ సింగర్ సాలూరి కోటేశ్వరరావు(కోటి) హాజరౌతారన్నారు. స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 1526 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేయనుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు. అదేవిధంగా బ్రాంచ్‌ల వారీగా అత్యుత్తమ ప్రతిభ చూపిన 26 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేస్తామ న్నారు. వీటితో పాటు బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ మెడల్, ఎండోమెంట్ అవార్డులు, బహుముఖ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి చైర్మన్ బంగారు పతకం, బెస్ట్ ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, సోషల్ ఎంగేజ్‌మెంట్ అవార్డు, బెస్ట్ లీడర్ మెడల్స్ ఉంటాయన్నారు. వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు కూడా ప్రత్యేక బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వివిధ రంగాలలో అందించిన సేవలు, కృషికి గాను ముగ్గురు ప్రముఖులకు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌లను ప్రధానం చేయనుందని తెలిపారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్, చాన్స్‌లర్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ హాజరుకానున్నట్లు వెల్లడించారు.

కొల్‌కతా ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



విశాలాంధ్ర-తెనాలి : కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ ప్రముఖ కూచిపూడి నృత్య గురువు పెసర్లంక వసంత దుర్గ ఆధ్వర్యంలో స్థానిక అయితా నగర్‌లోని శ్రీ లక్ష్మీ నారాయణ కూచిపూడి నృత్య కళానికేతన్ నుంచి గాంధీ చౌక్ వరకు శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పెసర్లంక గోపికృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. బాధ్యతలను శిక్షించాలని, వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ దర్శి జీవన్ లత, డాక్టర్ షేక్ శైలాబాను, డాక్టర్ పి.శృతి మౌనిక, డాక్టర్ కె.లలిత రాజేశ్వరి, అందె బాలచంద్రమౌళి, అపర్ణ, రేఖ, లక్ష్మి, రెయిన్‌బో ట్రస్ట్ సభ్యులు, నృత్య కళాశాల చిన్నారులు, తల్లిదండ్రులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటీ, ఏటి అగ్రహారం 10/1వ లైను, డోరు నెం.26-38-222/3ఎ నివాసి **కంబాల రాజేంద్ర ప్రసాద్ (సెల్: 79951 71779)** తండ్రి: **లేటు రామదాస్.** నా భార్య **కంబాల రత్న కుమారి** గారి పేరిటకు గుంటూరు ఎస్ఆర్ఓ నందు రిజిష్టరైన **విక్రయ దస్తావేజు నెం. 10481/1993** ఒరిజినల్ మరియు లింకు దస్తావేజులు జిరాక్సులను **ది.01-08-2024**న టిజెపిఎస్ కాలేజి నుండి పట్టాభిపురం సెంటర్‌కు జిరాక్సు కోసం టూవీలర్‌పై వెళ్లు చుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ప్రకటన

నా క్లయింటు మరియు గుంటూరు జిల్లా, గుంటూరు కాపురస్తులు అయిన పనిమిరెడ్డి. సాంబశివరావు గారి కుమారుడు పనిమిరెడ్డి. చరణ్ దుర్గా కుమార్ గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నరాలశెట్టి. పెద భీమయ్య గారి కుమారుడు నరాలశెట్టి. వెంకయ్య గారి తాలూకా ఈ దిగువ తెలిపిన షెడ్యూలాస్థిని ది.18-03-2020వ తేదీన తమిళనాడు మర్కెంటైల్ బ్యాంకు లిమిటెడ్, గుంటూరు బ్రాంచి తరపున అథరైజ్డ్ ఆఫీసర్ గారి వలన క్రయం పొంది సేల్ సర్టిఫికెటును వ్రాయించుకుని శ్రీ గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం దస్తావేజు నెం.2836/2020రుగా రిజిష్టరు కాబడిన సేల్ సర్టిఫికెట్ రీత్యా సంక్రమించియున్నదని సదరాస్థికి వారే పూర్తి హక్కుదారులని తెలిపియున్నారు. కావునా పైన తెలిపిన నా క్లయింటు అయినటువంటి పనిమిరెడ్డి. చరణ్ దుర్గా కుమార్ గారు నరాలశెట్టి. వెంకయ్య గారి వద్ద దిగువ షెడ్యూలాస్థిని క్రయం పొందుటకు నిశ్చయించుకుని టోకెన్ అడ్వాన్స్‌గా కొంత నగదును చెల్లించి క్రమమైన రశీదును పొంది యున్నారు. మరియూ దిగువ షెడ్యూలాస్థిపై ఋణము పొందగోరు నిమిత్తము నా క్లయింటు బ్యాంకులను సంప్రదించుట జరుగుచున్నది. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనా ఎట్టి క్లెయిములు గాని, అభ్యంతరములు గాని, తనఖాలు గాని, కోర్టు జప్తులు గాని ఉన్న యెడల ఈ దిగువ అడ్రసుకు ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింటు యొక్క విక్రయలావాదేవీలను బైండు చేయజాలవనిన్నీ మరియూ ఈ ఆస్థిని నిష్పేచీగా భావింతురని ఇందుమూలముగా తెలియజేయటమైనది. **షెడ్యూలు:** గుంటూరు డి. ప్రత్తిపాడు సబ్ డి. యిలాకా వట్టి చెరుకూరు మండలం, గారపాడు శివారు, చింతపల్లిపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో విజయలక్ష్మి జిన్నింగ్ మిల్లుకు దగ్గర గల గారపాడు గ్రామ డి.నెం. 154/3రు మంజూపలె చ.గ.4840లు స్థలములో విక్రయించి నిర్ణయించినది చ.గ.3949లు యిందలి పాత డోర్ నెం. 154, కొత్త డోర్ నెం.83రు, అసెస్మెంటు నెం.415 మరియూ ఇందలి చ.అ.3024.0లు విస్తీర్ణం గల ఎ.సి.సి. రూఫ్ మెషినరీ హాల్, చ.అ.2357లు విస్తీర్ణం గల ఎ.సి.సి. రేకుల గోడౌను, చ.అ.2399లు విస్తీర్ణం గల ఎ.సి.సి. రేకుల షెడ్డు గల ఫ్యాక్టరీ సదరు ఆస్థి యందు ఫిట్ చేయబడిన కరెంటు కనెక్షన్‌తో సహా **హద్దులు: తూర్పు:** కోమటినేని వెంకయ్య వగైరాల ఆస్థి, **దక్షిణం:** పరిమి. శ్రీనివాసులు గారి ఆస్థి, **పడమర:** ముప్పా అంకమ్మ గారి ఆస్థి, **ఉత్తరం:** సర్కారు డొంక - యీ హద్దుల మధ్య చ.గ.3949లు అందు పైన తెలిపిన ఫ్యాక్టరీ వగైరా యావత్ యీజ్‌మెంట్ హక్కులతో సహా.

సి.యస్.యస్.ఆర్. వేణుగోపాల్, అడ్వకేట్,
2వఫ్లోరు, 26-20-15, స్వామి వీధి, విజయవాడ - 3
ఫోన్ నెం. 9848234515

విజయవాడ ది.17-08-2024

బహిరంగ ప్రకటన (దస్తావేజులు పోయినవి)

మా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, మన్నెం వారి వీధి, డోరు నెం.7-354రు కాపురస్తుడు తలశల వెంకట్రావు గారి కుమారుడు తలశల శ్రీనివాసరావు (సెల్:9948371199) గారి సూచన మేరకు యావన్మందికీ తెలియజేయునది,మా క్లయింటు నాయనమ్మ గారైన తలశల దామోదరయ్య వురఫ్ రామ భద్రయ్య గారి భార్య తలశల తులశమ్మ గారు జీవించియున్న కాలములో ది.07-02-2002వ తేదీన రిజిష్టరు వీలునామా వ్రాయించి, శ్రీతాడికొండ సబ్ రిజిష్టరు వారి ఆఫీసులో 3వ పుస్తకం, 17 వాల్యూం, 71లు73 పుటలలో నెం.02/2002రుగా వీలునామా రిజిష్టరు చేసియున్నారు. తలశల తులశమ్మ జీవితకాలములో సదరు వీలునామాలో ఎటువంటి మార్పులు, రద్దు చేయకుండా ది.10-03-2002వ తేదీన మరణించిన దరిమిలా సదరు రిజిష్టరు వీలునామా అమలులోనికి వచ్చి, సదరు వీలునామా ప్రకారము మా క్లయింటుకు నిడుముక్కల గ్రామం తాలూకు డి.నెం.16/బిరు య.2-77 శెంట్లు మింజుమలెలో య.1-00 సెంట్లు శేరి మెరక భూమి మా క్లయింటుకు సంక్రమించియున్నది. అట్టి భూమికి తాడికొండ మండల రెవెన్యూ అధికారి వారు పట్టాదారు పాసుపుస్తకం మరియు టైటిల్ డీడ్, బుక్స్ నెం.2218474, ఖాతా/పట్టా నెం.858రుగా మాక్లయింటు పేరిటకు మంజూరు చేసి యున్నారు. సదరాస్తి నేటివరకు మాక్లయింటు స్వాధీన సంపూర్ణ అనుభవ హక్కు భుక్తములలో కలదు. సదరాస్తికి సంబంధించి, మాక్లయింటు పేరిట గల నెం.02/2002 (తాడికొండ SRO) ఒరిజినల్ వీలునామా, దీనికి లింకు ద.నెం.18/1991 (తాడికొండ SRO) ఒరిజినల్ దఖలు దస్తావేజులను సంచిలో తీసుకొని, ది.14-08-2024వ తేదీన ఉ॥గం॥షుమారు 10.00లు, నుండి 11.00గం.లు సమయములో నాక్లయింటు ఇంటి వద్ద నుండి బైకుతో తాడికొండ సబ్ రిజిష్టరు ఆఫీసుకు వెళ్ళుటకు మన్నెం వారి వీధి నుండి మంగళగిరి గౌతం బుద్దా రోడ్డు గుండా మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో నుండి వెళుతూ రైల్వే గేటు వద్ద ఆగినప్పుడు బైకుకు తగిలించిన సంచి, అందులో గల ఒరిజినల్ వీలునామా నెం.02/2002 (తాడికొండ SRO) మరియు ఒరిజినల్ లింకు దఖలు దస్తావేజు ద.నెం.18/1991 (తాడికొండ SRO) మార్గమధ్యములో పోయినవి. మా క్లయింటు మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్ లోనూ, మార్గమధ్యములో కనిపించిన అందరిని అడిగిననూ, ఎంత వెదికిననూ పోయిన ఒరిజినల్ దస్తావేజులు కనిపించలేదు. ఆరోజు నుండి ఈరోజు వరకు పోయిన దస్తావేజులు దొరకలేదు.సదరు మా క్లయింటుకు పూర్తి హక్కులు గల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ వీలునామా నెం.02/2002రు (తాడికొండ SRO) మరియు లింకు ఒరిజినల్ దఖలు దస్తావేజు ద.నెం.18/1991 (తాడికొండ SRO) దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మాక్లయింటు గాని, మా క్లయింటు తరపున అడ్వకేట్స్‌మైన మాకు గాని, ఈ క్రింద అడ్రస్సునకు అందజేయవలసినది. అలాగాక సదరు మాక్లయింటుకు మాత్రమే సర్వ హక్కులు గల ఆస్థికి సంబంధించి, పైన తెల్పిన వీలునామా, దఖలు దస్తావేజులను దుర్వినియోగపర్చినన్ను, ఇతర ఏవిధమైన లావాదేవీలు మరియు వ్యవహారాలు జరిపిన యెడల మా క్లయింటును బైండ్ చేయజాలవని మరియు మా క్లయింటు చట్ట రీత్యా తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందు మూలముగా యావన్మందికీ తెలియ జేయడమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥, తాడికొండ సబ్.డి॥, తాడికొండ (మం),నిడుముక్కల గ్రామ పంచాయితీలోని నిడుముక్కల గ్రామం తాలూకు డి.నెం.16/బిరు, గుర్తు య.2-77సెంట్లు మింజుమలెలో య.1-00 సెంట్లు శేరి మెరకభూమికి హద్దులు. **తూర్పు:** దేవినేని శీతయ్య గారి తాలూకు భూమి హద్దు, **దక్షిణం:**తలశల సత్యనారాయణ గారి తాలూకు భూమి హద్దు, **పడమర:**తలశల వెంకటేశ్వర్లు గారి భూమి హద్దు, **ఉత్తరం:** తలశల నాగేశ్వరరావు గారి భూమి హద్దు, యీ నాలుగు హద్దుల మధ్య గల య.1-00 శెంట్లు లేక హె.0.40ర్లు శేరి మెరక భూమి.

మంచికలపూడి బాలయ్య, గడ్డం అజెయ్ బాబు, అడ్వకేట్స్
షాపు నెం.3, స్వశక్తి కాంప్లెక్స్, అంబేద్కర్ సెంటర్ దగ్గర,
మంగళగిరి. సెల్ : 9396593829.

విశాలాంధ్ర ఆదివారం 18 ఆగస్టు । 2024

ప్రాణాలు కాపాడే వారికి ప్రాణరక్షణ కరువు

విశాలాంధ్ర - కారంపూడి: రోగుల ప్రాణాలు రక్షించే వైద్యులకే ప్రాణ రక్షణ లేకుండా పోయిందని కారం పూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమ్య, మౌనిక అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘటన సభ్యసమాజం తల దించుకునేలా ఉందన్నారు. నిరంతరం రోగులకు సేవలందిస్తూ ప్రజల బాధలను తొలగించే వైద్యులపై దాడులు పాశవిక చర్య అన్నారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆ విద్యార్థినిపై కొందరు సైకోలు మానవ మృగాల్లా విరుచుకుపడి అత్యాచారం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో, కళాశాలల్లో రక్షణ కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా మహిళా డాక్టర్ కి న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజానగరంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దుర్గి : రాజానగరంలో శనివారం దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వలపా పెద్ద సైదులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ సద్గురు బాబు, ఏఎన్ఎం శ్రీలక్ష్మీ, ఆశాలు పాల్గొని రోగులకు సేవలు అందించారు. మాజీ సర్పంచ్ షేక్ వలి, యానాది సంఘం ప్రెసిడెంట్ ఇన్నయ్య, రోగులు పాల్గొన్నారు.

ఎస్ఐ సమీర్ బాషా బాధ్యతలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ ఎస్ఐగా సమీర్ బాషా భాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా రాజుపాలెంలో విధులు నిర్వహిస్తున్న బాషా వినుకొండ టౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ భాషాను స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16నుండి ప్రారంభమయ్యాయి. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఆలయ దేవస్థాన పాలకవర్గ సభ్యులు అధ్య క్షులు రెడ్డి బంగారయ్య, ప్రధాన కార్యదర్శి అచ్యుత కృష్ణ సుబ్బారావు, కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు చేతుల మీదుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం రెండో రోజుకు చేరుకున్నాయి.

సీఐకి ఘనసన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ సీఐ యు.శోభన్ బాబు ఉత్తమ అధికారిగా ఆగస్టు 15న కలెక్టర్, మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా ఆయనను దుశ్శాలవ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఎనుమల నాగేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు శావల్యాపురం మండల మాజీ జడ్పిటిసి మల్లవరపు రవికుమార్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ జుంజు యోహాను మాట్లాడుతూ శోభన్ బాబు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేద ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు. కార్యక్రమంలో పాస్టర్ ఆనందరావు, పరిమి ఇశ్రాయేలు, ఏసు దాసు, గడిపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి: ఎయిమ్స్

విశాలాంధ్ర-మంగళగిరి : ఎలాంటి పక్షపాతం లేకుండా కలకత్తా ఆర్జీకర్ వైద్యశాలలో జూని యర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార బాధితురా లికి తగిన న్యాయం చేయాలని ఎయిమ్స్ జూనియర్ డాక్టర్స్ డిమాండ్ చేశారు. చిత్రహింసలు చేసి ఘాతుకానికి పాల్పడ్డ నిందితులకు వెంటనే కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. మంగళగిరి ఎయి మ్స్ ఆవరణలో సీనియర్ డాక్టర్లు, నర్సులు, వైద్య విద్యార్థులు నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఫ్యాకల్టీ వెల్ఫేర్ సెక్రెటరీ రేడియాలజీ డాక్టర్ మీడియాతో మాట్లా డుతూ గోరాతి ఘోరంగా హింసించి అఘాయిత్యానికి పాల్పడ్డ నిందితులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే శిక్షించే వరకు రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలు ఆపేది లేదని హెచ్చరించారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకూ ఎయిమ్స్‌లో అత్యవసర వైద్యం మాత్రమే అందిస్తామని ఓపీ సేవలు నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేశారు. కోల్‌కత్తాలో జరిగిన సంఘటన మర్చిపోక ముందే ఉత్తరాఖండ్‌లో రోగులకు సేవలు అందిస్తున్న నర్స్‌పై ఇలాంటి సంఘటనే జరిగిందన్నారు. మహిళ వైద్యులు, నర్సులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని విన్నవించుకున్నారు.

వైద్య విద్యార్థులు, డాక్టర్ల ర్యాలీ..

కలకత్తాలో మహిళ వైద్యురాలి హత్యకు నిరసనగా.. త్వరితగతిన విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరుతూ అఖిల భారత వైద్య సమాఖ్య, పిల్లల వైద్య సమాఖ్య, ప్రైవేటు ఆసుపత్రుల అసోషియేషన్, మంగళగిరి డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం పట్టణంలో ఎన్నారై వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లపై దాడులు జరగకుండా కఠినమైన చట్టాలు తేవాలని నినాదాలు చేశారు. సుమారుగా 500 మంది ర్యాలీలో పాల్గొన్నారు. మంగళగిరి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు నిలిపివేశారు.

కేఎల్‌యూలో జాతీయ సదస్సు పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-తాడేపల్లి : క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే రోగి ప్రాణాలను కాపాడవచ్చునని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి అన్నారు. ఈ సందర్భంగా ఆయన కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఈ నెల 27, 28 తేదీలలో జరగనున్న జాతీయ స్థాయి ట్రెండ్స్ ఇన్ ఎపిజెనెటిక్స్ క్యాన్సర్ డయాగ్నోసిస్, థెరపీ అనే పేరుతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించ నున్న జాతీయ సదస్సు పోస్టర్‌ను ఆయన శని వారం విడుదల చేశారు. అడ్వాన్స్ క్యాన్సర్‌ను గుర్తించడానికి ఆధునిక టెక్నాలజీని ఏవిధంగా ఉపయోగించాలనే విషయంపైన ఆయన మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్ట ర్ ఏవీఎస్ ప్రసాద్, అకడమిక్స్ డాక్టర్ కె.రాజశేఖ రరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్ కుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ నూతన తహశీల్దార్ సురేష్ నాయక్‌ను వినుకొండ నియోజకవర్గం వడియ రాజుల సంఘం అధ్యక్షులు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు గుంజి కళింగ రాజు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో వడియ రాజుల సంఘం నాయకులు గుంజి కళింగ రాజు, పల్లపు పున్నయ్య, కొమిర సత్యరాజు, బండారు శివయ్య, బండారు వెంకట్రావు, కొమిర వెంకటరాయుడు, పల్లెపు శ్రీను, బత్తుల శివయ్య, వెలుగు మల్లం కొండలు, మరియు బొల్లాపల్లి మండలానికి చెందిన వడితే బికారి నాయక్, సతీమణి సాలి భాయ్ ,బాణావత్ మంత్రు నాయక్ వీరు మర్యాదపూర్వకంగా తాసిల్దార్ సురేష్ నాయక్ ని కలసి దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు.

నేడు జీ తెలుగు మెగా ఈవెంట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఈ నెల 18న మధ్యాహ్నం 12 గంటలకు జీ తెలుగు ప్రసారం చేయనుంది. జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్‌ను నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జాబిల్లి కోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. ఈ వేదికపై నటీనటులంతా రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సరిగమప గాయకులు లక్ష్మీగాయత్రి, సమీర ప్రత్యేక ప్రదర్శన వీక్షకుల హృదయాలను హత్తుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని ఎమ్మెల్యే పీవీ పార్థసారథి హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. నిరుపేదల కోసం సోషల్ వెల్ఫేర్ సొసైటీని నిర్వహిస్తూ ప్రజాసంక్షేమం, సేవ కోసం పాటుపడుతున్న సునీతను ఈ వేదికపై సన్మానించారు. అంతేకాకుండా మరో సూపర్ హిట్ సినిమా 'ప్రేమలు'ను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైంది. ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు ఇది జీ తెలుగులో రానుంది.

స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర, తెనాలి : రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 2024-25 విద్యాసంవత్సరంలో జరుగు తున్న స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం, పిఈటి ట్రైనింగ్ ప్రోగ్రాం మొదటిరోజు పట్టణంలోని నల్లమోతు చెంచురామా నాయుడు పురపాలక ఉన్నత పాఠశాలలో కెయస్‌యం, ఎన్‌సిఆర్ బాయిస్ హైస్కూల్స్ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలల నుండి 50% ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ట్రైనింగ్ ప్రోగ్రాంలో విద్యాప్రవేశం ద్వారా ప్రైమరీ విద్యార్థుల లెర్నింగ్ ప్రాక్టీస్, టీచ్ టూల్ ట్రైనింగ్‌లోని బిహేవియర్స్ గురించి చర్చించారు. ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్మెంట్స్ గురించి కాంప్లెక్స్ స్థాయిలో టీచర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమ ంలో ప్రధానో పాధ్యాయులు నందకుమార్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు పివి సుధారాణి, మండల విద్యాశాఖాధి ,కారులు యం.లక్ష్మీనారా యణ, వి.జయంతిబాబు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి పొలాల పరిశీలన

విశాలాంధ్ర-దాచేపల్లి: పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి మురళి శనివారం నడికూడి లోని పత్తి పొలాలను సందర్శిం చారు. అక్కడి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటల తీరు తెన్నులను అడిగి తెలుసుకు న్నారు. కౌలు రైతు కార్డుల గురించి వాకబు చేశారు. అనంతరం రైతు సేవా కేంద్రానికి వెళ్లి పరిశీలించారు. స్థానిక ఏఓ పాపకుమారి, సిబ్బంది ఉన్నారు.

సజావుగా బీటెక్ పరీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న బీటెక్ పరీక్షలు సజావుగా జరుగుతున్నట్లు పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సుబ్బారావు తెలిపారు. శనివారం వర్సిటీలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష జరిగే తీరును పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తి సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా మంచినీరు, సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటుచేసి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆయన సూచించారు.

కోల్‌కతా ఘటనపై ఆందోళన

విశాలాంధ్ర- అమరావతి: కోల్‌కతాలో జూనియర్ డాక్టరుపై అత్యాచారం హత్య ఘటనను నిరసిస్తూ అమరావతిలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా అమరావతి సెంటర్లో ర్యాలీ నిర్వహించారు . అమరావతి మండల వైద్యాధికారి, సూపరిండెంట్ చందులాల్ మాట్లాడుతూ దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా మేరి

విశాలాంధ్ర - కారంపూడి : మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా దావులూరి మేరీ, వైస్ చైర్మన్ రామవత్ కృష్ణ నాయక్‌ను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఎంఈవో -2 రవికుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన కమిటీకి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. కమిటి సభ్యులు మాట్లాడుతు పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- నూజెండ్ల: డయే రియా, డెంగీ, మలే రియా, టైఫాయిడ్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిహెచ్ఓ పఠాన్ మాబు సుభాని సూచించారు. మండ లంలోని త్రిపురాపురం గ్రామ పంచాయతీలోని ఎంపీపీ పాఠశాలలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో డయేరియా నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శని వారం నిర్వహించారు. చేతులు శుభ్రం చేయడంపై అవ గాహన కల్పించారు. తాగునీటిని కాచి చల్లార్చిన తరు వాతే తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు గోవిందు, ఏఎన్ఎం స్వాతి పాల్గొన్నారు.

20 నుంచి ఆధార్ క్యాంపులు

విశాలాంధ్ర-అమరావతి: ఈనెల 20నుండి 24వ తేదీ వరకు మండల పరిధిలో ఆయా గ్రామాల సచివాలయం వద్ద ఆధార కార్డులు క్యాంపు నిర్వహించనున్నట్లు అమరావతి మండల ప్రజా పరిషత్ అధికారిని పావులూరి ఉమాదేవి తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఆధార్ క్యాంపులో ఆయా సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

వెండి గిన్నె బహూకరణ

విశాలాంధ్ర-దాచేపల్లి: స్థానిక శ్రీ వీర్ల అంకమ్మ తల్లి ఆలయానికి శనివారం మల్లంపల్లి రాజశేఖరరావు, విశాలాక్షి దంపతులు వెండి గిన్నెను బహూకరించారు. రూ.52 వేలతో చేయించిన కిలో వెండి గిన్నెను నైవేద్యాన్ని నిత్యం అమ్మవారికి సమర్పించడానికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. తొలుత ప్రత్యేక పూజలు చేశారు.

విద్యార్థులకు ఆర్థిక సహకారం

విశాలాంధ్ర- సత్తెనపల్లి: చారిటీ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించటం ఎంతో ముదావ హం అని సీనియర్ న్యాయవాది దస్తగిరిరావు అన్నారు. శనివారం స్థానిక ఎస్‌విఆర్ డిగ్రీ కళాశాలలో చిట్టా ఈశ్వర్ సాయి చారిటబుల్ ట్రస్ట్ వారు పట్టణం లోని వివిధ కళాశాలకు చెందిన 20మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వీరవల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసిం హారావు మాట్లాడుతు చదువుకు పేదరికం అడ్డు కాకూడ దని ట్రస్టులు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనద న్నారు. న్యాయవాది నరిసేటి వేణుగోపాల్ మాట్లాడుతూ చిట్టా చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులకు సహకారం అందించటం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో వేద కళాశాల అకాడమిక్ డైరెక్టర్ చింతాడ సూర్య ప్రకాష్, ప్రగతి కళాశాల ఇంచార్జ్ రావిపాటి వాసు, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర - కారంపూడి : ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుద్ద గుంతల కాలనీలో గల ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు టీడీపీ నాయకులు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ చేశారు. అనంతరం మానసిక వికలాంగులు పాఠశాలలో పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య మాట్లాడుతూ సమాజంలో విలేకరులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, సమాజంలో మంచి చెడులను వారి ద్వారానే ప్రజలకు తెలుస్తాయని అన్నారు. వారికి తమ పార్టీ అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. గోరంట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ విలేకరులకు తన వంతు సాయం అందిస్తూ ఉంటానన్నారు. పట్టణ పరిధిలోని సుద్ద గుంతల కాలనీలోని ఎంపీపీ స్కూల్లో సమస్యలపై మాట్లాడుతూ సుమారు లక్ష రూపాయల వరకు తమ సొంత నిధులతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వున్నం లక్ష్మీనారాయణ, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, గోళ్ళ సురేష్ యాదవ్ గాడిపర్తి పూర్ణయ్య, వసంత రామారావు, తుపాకుల రత్తయ్య, ఏడుకొండలు, ప్రసాదు, ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా కోశాధికారి గుట్లపల్లి వెంకటప్పయ్య, కమిటీ సభ్యుడు చేపూరి వీరేంద్రకుమార్ , ఏపీయూ డబ్ల్యూజే నియోజక వర్గ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సముద్రాల సాయి, మనం జానీ, మండల కమిటీ అధ్యక్షులు బాణావతు రాజేష్ నాయక్, కార్యదర్శి అల్లి కరుణాకర్, కోశాధికారి కల్లూరి గోపి, సీనియర్ పాత్రికేయులు బాలకృష్ణ స్వామి, బిట్ర రామకృష్ణ, విలేకరులు భవిరిశెట్టి రామారావు, సూరే నాగేశ్వరరావు, వరప్రసాద్, కొత్త అశోక్, అనిల్, అల్లావు ద్దీన్, మిరియాల శ్రీనివాసరావు, కోట సాగర్, కోట దివాకర్ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల మధ్య కక్షలకు

దళితులను ఇబ్బందులకు గురి చేయటం తగదు

సామాజిక వేత్త డాక్టర్ రాజసుందర బాబు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆధిపత్య కుల రాజకీయ పార్టీలతో ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి లాభం లేదని, ఇటువంటి పరిస్థితులలో రాజకీయ పార్టీల కక్షలకు కార్యన్యాలకు దళితులను ఇబ్బం దులకు గురి చేయటం తగదని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక అంకమ్మనగర్ ఇద్వా కార్యాలయం నుంచి దళిత బాధితులు జిల్లా ఎస్పీ కార్యాలయం వద్దకి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. జిల్లా ఎస్పీ సతీష్‌తో సమావేశం అయిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిపారు. ధర్నా శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజసుందర బాబు మాట్లా డుతూ ఓట్లు వేయలేదనే కక్షతో దాడులు, సాంఘిక బహి ష్కరణలు, కుల దూషణలకు పాల్పడటం సరైనది కాద న్నారు. ఫిరంగిపురం గరుడ చల్లపాలెంలో ఒక్క నెలలోనే నాలుగు సంఘటనలు జరిగితే అత్యాచారాలు జరిగితే ఒక్క సంఘటన మాత్రమే నమోదు చేశారని, పట్టిచెరు కూరు మండలం గారపాడులో ఎనిమిది సంఘటనలలో ఒక్క సంఘటనలో కూడా పోలీసులు కేసు నమోదు చేయ కపోవడం దారుణమని అన్నారు. గారపాడు గ్రామంలో 50 కుటుంబాలు నేటికి కూడా ఇల్లు వదిలి ప్రక్క గ్రామాల్లో నివసిస్తున్నారని ఆ గ్రామ దళితుల యొక్క హక్కులను పోలీసు శాఖ కాపాడలేక పోవటం సరైనది కాదని అన్నారు. దాడులను అరికట్టాలని దాడులకు గురైన సంఘటనలలో పోలీస్ కేసులు నమోదు చేయాలని, శాంతి చర్యలకు తాము పూర్తిగా సహకరిస్తామని జిల్లా ఎస్పీకి డాక్టర్ గోళ్ళమూడి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దాడులకు గురైన ఎస్సీ ఎస్టీల పట్ల చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తమైన ఉద్యమానికి దళితులు నడుం కడతారని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గారపాడు బాధితులు కూరపాటి కిషోర్, కరుణాచలపాలెం గ్రామ దళిత బాధితులు వేల్పుల మరీ రాణి, కొరబండి కేజియా, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ రచయిత కొడవటిగంటికి నివాళి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చందమామ మాసపత్రిక సంపాదకులుగా, ఆంధ్ర పత్రిక, యువ పత్రికలో జర్నలిస్టుగా అవిరళ కృషి చేసిన కొడవటిగంటి కుటుంబరావు 45వ వర్ధంతి సందర్భంగా జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ నివాళులర్పించినట్లు వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లారెడ్డి లక్ష్మారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1909 అక్టోబర్ 28న సామాన్య కుటుంబంలో తెనాలిలో జన్మించిన కొడవటిగంటి కుటుంబరావు బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి మేనమామ వద్ద పెరిగారని, ప్రాథమిక విద్య తెనాలిలో.. ఇంటర్మీడియట్ గుంటూరు ఏసీ కళాశాలలో.. గ్రాడ్యుయేషన్ విజయనగరంలోని మహా రాజా కళాశాలలో అభ్యసించారని పేర్కొ న్నారు. బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదు వుతూ ఆర్థిక సమస్యలతో మధ్యలోనే చదువును ఆపేశా రని, ఇటువంటి పరిస్థితుల్లో తన 13వ వయసులోనే పద్యాలు, నవల రచనలు రాయటం ప్రారంభించారని అన్నారు. హేతువాద దృక్పథంతో శాస్త్రీయ భావజాలాన్ని ప్రజలకు అందించారని, చక్రపాణి, పిల్లలమర్రి బాలకృష్ణలతో కలిసి యువ పత్రికను స్థాపించారు. 1940-42 మధ్యకాలంలో ఆంధ్ర పత్రికలో పనిచేశారని, 1952 నుంచి చనిపోయే వరకు చందమామ సంపాదకులుగా వ్యవహరించినట్లు ఆయన వెల్లడించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కోల్‌కతాలో వైద్య నిపుణురాలిని దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయడాన్ని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసి నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేసి నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అన్నారు. తద్వారా మహిళలకు, మెడికల్ కాలేజీ విద్యార్థినిలకు, దేశ ప్రజలకు ధైర్యాన్ని, భరోసాని కల్పించాలన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న హింసను నిరోధించడానికి సమగ్ర రక్షిత చట్టాలను ప్రవేశపెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

కోల్‌కతా ఘటనపై నిరసనలు

విశాలాంధ్ర-దాచేపల్లి: కోల్‌కతాలో జూని యర్ డాక్టర్‌పై జరిగిన పైశాచిక అఘాయిత్య చర్యలకు నిరసనగా దాచేపల్లి పీహెచ్‌సీ వైద్యులు, ఉద్యోగులు శనివారం ఆందోళన చేశారు. వారంతా రోడ్డెక్కి ఘటనను ఖండిస్తూ నినాదాలు చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అమూల్య, షేక్ సహిన్ సుల్తానా, పర్యవేక్షకులు లక్ష్మయ్య, గోవిం దమ్మ, మేరీ కుమారి, స్టాఫ్ నర్సు సుశీల, ఫార్మా సిస్ట్ విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదకూరపాడు: ఐఎంఏ పిలుపు మేరకు శని వారం మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక హాస్పిటల్‌లో

పని చేస్తున్న వైద్యులు హాస్పటల్ సేవలు నిలిపివేసి నిరసన చేపట్టారు. హాస్పిటల్ నుండి మెయిన్ రోడ్ వరకు నినాదా లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆదిత్య, విజయ్ కుమార్, దిలీప్ కుమా ర్, శ్రీనివాస్, ధనలక్ష్మి, అహ్మద్, దుర్గ, చైతన్య, మమత, జెన్నిపాల సుభాషిని, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్తెనపల్లి: జూని యర్ డాక్టర్ అత్యా చారం, హత్యకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న వైద్యుల నిరసనకు మద్దతుగా వైద్య సేవలు నిలిపివేశారు. ఐఎంఏ హాల్ నుండి ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించి తాలూకా సెంటర్‌లో రాస్తారోకో చేసారు. ఈసందర్భంగా ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు జెట్టి శ్రీనివాసరావు, గుళ్ళాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వృత్తిపరంగా ఎన్నో వ్యయ ప్రయాసలు ఎదుర్కొని రోగుల ప్రాణాలు కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్న వైద్యులపై దాడులు చేయటం, మహిళా వైద్యులపై కీచక పర్వాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు గజ్జల నాగభూషణ రెడ్డి, గవిని కృష్ణమూర్తి, గుళ్ళపల్లి ఫణి ప్రశాంతి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు, హాస్పిటల్ సిబ్బంది, వేద నర్సింగ్ విద్యార్థినులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: కోల్‌కతా ఘటనకు నిరసనగా జాతీయ ఐఎంఏ పిలుపుమేరకు మెడికల్ అసోసియేషన్ పిడుగు రాళ్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు బంద్ పాటిస్తారని, బంద్‌కు సహకరిస్తున్న పిడుగురాళ్ల ఐఎంఏ డాక్టర్స్, ఐడిఏ డాక్టర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు అధ్యక్షులు దూళిపాళ్ళ భరత్ కుమార్, సెక్రెటరీ బుర్ర రాంప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

దుగ్గిరాల: కోల్‌కత్తాలోని ఆర్జికల్ మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అఘాయిత్యానికి కారకులైన వారిని తక్షణమే కఠినంగా శిక్షించాలని ఈమని పిహెచ్‌సీ డెవలప్‌మెంట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ సుభాని డిమాండ్ చేశారు. శనివారం దుగ్గిరాలలో మీడియాతో మాట్లాడారు. దేశాన్ని ఉన్నతస్థానంలో నిలబెట్టేందుకు అన్నిరంగాల్లో మహిళలు తమ వంతు కృషిచేస్తున్నారన్నారు. అయితే నేటి సమాజంలో మహిళలకు భద్రతా లేకుండా పోయిందన్నారు. దారుణమైన ఘటనకు కారణమైన వారిని శిక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.

విశాలాంధ్ర

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెద కాకానిలోని లూథర్ గిరి ఏరియాలో శుక్రవారం ఇంటి ప్రహరీ కూలి కోలటపు స్వాతిక్(11), బంగారపు సిద్ధార్థ(13) మరణించగా వారి పార్థి వదేహాలను శనివారం పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యు లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం: పేదలకు కడుపు నిండా భోజనం పెట్టేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినం దనీయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. శ్రీ బలరామ హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పేదలకు అన్న దానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతోమంది అన్నదా తలు భోజనం పెట్టేందుకు ముందుకు వస్తున్న వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శరణం దుర్గాప్రసాద్, నేరెళ్ల మాధవరావు, ఇంకొల్లు సత్యనారాయణ, బిజినేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా

విశాలాంధ్ర-మాచర్ల: వైసీపీ నేత, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను టౌన్ ప్లానింగ్ అధికారికి అందజేశారు. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఏఐటీ యూసీ జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయాలని కోరుతూ మంగళగిరి పట్టణంలోని వేముల పల్లి శ్రీకృష్ణ భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జాతీయ సమితి సమ్మేళనాల గోడ ప్రతులను శని వారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాక ర్, నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల కాశయ్య మాట్లా డుతూ ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టా లను 4 కోడ్‌లుగా మార్చి శాశ్వత ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు కాలరాస్తున్నారని, ప్రభుత్వ రంగం కూనారిల్లి ప్రైవేట్ రంగం రాజ్యమేలుతుందని అన్నారు. గత పది హేళ్లుగా దేశాన్ని ఏలుతున్న మోదీ ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఏకైక అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ 32 మంది ప్రాణ త్యాగం తో సాధించుకున్న విశాఖ ఉక్కును తన దోపిడీదారులైన అదానీ, అంబానీలకు కట్టబెట్టడానికి గత మూడేళ్లుగా మోదీ కుట్రలు చేస్తున్నాడన్నారు. ఇప్పటికే దేశ సంపద మొత్తం వారికి దోచిపెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను మొత్తం అస్తవ్యస్తంగా మార్చేశాడన్నారు. దోచి పెట్టిన సంపద మొత్తం తిరిగి ప్రజలకు పునః పంపిణీ చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపి, సొంత గనులు కేటాయించా లని, కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ నెల 1, 2, 3 తేదీలలో విశాఖపట్నం ఉక్కు నగరంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనా లను జయప్రదం చేయాలని, అలాగే 3వ తేదీన జరిగే భారీ కార్మిక ప్రదర్శనలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి మేడా హనుమంతరావు, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఎయిమ్స్ ఆటో స్టాండ్ అధ్యక్షుడు కంచర్ల రవి, కాకర్ల నరసింహారావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడికొండ : విశాఖ నగరంలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమితి

సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ శని వారం కోరారు. స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లోని ఆటో వర్క ర్లతో సమావేశాన్ని నిర్వహించారు. గోడ పత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. ఆటో వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల న్నారు. బ్యాంకులు జీరో వడ్డీ రుణాలు ఇవ్వాలని కోరారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. విశాఖ ఉక్కును కాపాడాలని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు మోదీ కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నూతక్కి రామయ్య, పులివర్తి సురేంద్ర, వెంకట్రావు, ఉమామహేశ్వరరావు, ఖాదర్ బాషా, చింతల సురేష్, జానీ, ఎజ్రా, రామిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటన నిందితులను అరెస్ట్ చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్యాండిల్ నిరసన

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : కోల్‌కతాలో వైద్య విద్యార్థిని విధుల్లో ఉన్న సమయంలో కొంతమంది అగంతకులు సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేశారని, వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు కొత్తపేట లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద క్యాండిల్‌తో నిరసన తెలి పారు. ఈ సందర్భంగా బందెల నాసర్ జీ మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని, 78 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవే దన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినా ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్ని డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని వాపోయారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పునఃర్జన్మనిస్తున్నారని అటువంటి డాక్టర్స్‌పై లైంగిక వేధింపులు జరపడం బాధాకరమన్నారు. ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిగిన నిందితులను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలో చాలా రాష్ట్రాలలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా అత్యాచారాలకు పాల్పడుతున్న వారు కొందరు పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారని, కానీ వారి చేతులలో బలైపోతున్న విద్యార్థులు, మహిళలకు మాత్రం న్యాయం జరగడం లేదన్నారు. దేశవ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించిందని, వారు సమగ్ర దర్యాప్తు చేసి నిందితు లను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, వలి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, నవ్యశ్రీ, దుర్గా సాయి అమర్నాథ్, డేవిడ్, కిరణ్, వెంకటేష్, తేజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటనపై 'మౌన ప్రదర్శన-కొవ్వొత్తుల ర్యాలీ'

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేవుడితో సమానమైన వైద్యులపై దాడులు చేయటం సరైంది కాదని టీడీపీ మహిళా నాయకురాలు డాక్టర్ శనక్కాయల రాజకుమారి హితవు పలికారు. కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలు అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా టీడీపీ మహిళా నాయకురాలు, బీజేపీ మహిళా మోర్చాల సంయుక్త ఆధ్వర్యంలో 'మౌన ప్రదర్శన-కొవ్వొత్తుల ర్యాలీ' శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు, పారామెడికల్ సిబ్బందికి, నర్సులకు రక్షణ కల్పించాలని కోరారు. కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోల్‌కతా ప్రభుత్వాన్ని,

అలాగే ప్రధాని నరేంద్ర మోదీని ఆమె డిమాండ్ చేశారు. వైద్యురాలిపై జరిగిన ఇటువంటి సంఘటనలు దేశంలో ఎక్కడా జరగకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను అమలు చేసి తీరాలని ఆమె పేర్కొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లేశ్వరి, జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, 6వ మండల అధ్యక్షులు సురేష్ కుమార్ జైన్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలతో చేసిన పాపాల నుంచి తప్పించుకోలేరు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలో 30వేల మంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన వైకాపా దొంగల ముఠాలో ఏ ఒక్కరినీ ఊరికే వదిలి పెట్టవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. వైకాపా చేసిన నిర్వాకాలు చాలక తప్పుడు ప్రచారాలతో తప్పించుకోవాలని చూస్తున్నారని, ఒక్కొక్కర్ని అరెస్టు చేసి చిప్పకూడు తినిపిస్తే తప్ప అసలు వాస్తవాలు బయటకు రావని నిప్పులు చెరిగారాయన. అయిదేళ్ల వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను మించిన రీతిలో మద్యం అమ్మకాల అక్రమాలు జరి గాయన్నారు. ఈ మేరకు శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైకాపా, మాజీ సీఎం జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారాయన. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం పాత ప్రభుత్వం పాపాలను ప్రక్షాళన చేయాలి చూస్తుంటే ఆ బురదను కూటమి ప్రభుత్వం చల్లాలని జగన్ తన సొంత మీడియా, పేటీఎమ్ బ్యాచ్‌లతో అబద్ధపు ప్రచారాలకు పూనుకున్నారని ధ్వజమెత్తారు. నాడు ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మొదట కన్నేసింది మద్యం విధానం, అమ్మకాల్లో అక్రమాలపైనే అన్నారు. వైకాపా అయిదేళ్ల హయాంలో రూ.1.24లక్షల కోట్ల మద్యాన్ని జగన్ నగదురూపంలోనే అమ్మడమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని డిస్టిలరీలను గుప్పిట్లో పెట్టుకుని ప్రజల గొంతుల్లో విషం పోశారు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సందర్భాల్లో ప్రైవేటు ల్యాబుల్లో చేయించిన పరీక్షల్లోనూ నాడు జగన్ ప్రభుత్వం సరఫరా చేసిన మద్యం ఎంత ప్రమాదకరమైందో ఆధారాలతో సహా నిరూపణ అయిందన్నారు. 2019-24 మధ్య రాష్ట్రవ్యాప్తంగా లివర్లు పాడై ప్రాణాల మీదకు తెచ్చుకున్న బాధితుల దీనగాథలు కూడా జగన్ దారుణాలకు సాక్ష్యమన్నారు. జగన్, విజయసాయిరెడ్డి, వాసుదేవరెడ్డి, మిథున్‌రెడ్డి పాపాలు అన్నీఇన్నీ కావని అధికార అండతో డిస్టిలరీలు మొత్తాన్ని గుప్పిట పెట్టుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని, ఎంతోమంది అక్కచెల్లెమ్మన్న తాళి బొట్లు తెంచి పేదల రక్తపు కూడు తిన్న నీచుల్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించ వద్దని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే జీవీ విజ్ఞప్తి చేశారు . ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు. మద్యం విధానంలో మార్పులతో కూసాలు కదులుతాయనే జే-గ్యాంగ్‌లో కలకలం మొదలైందన్నారు. అందుకే చేసిన తప్పులు కప్పిపుచ్చు కోవడానికి సాక్షిలో తప్పుడు కథనాలు వండి వార్చుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు కాళ్లు, కీళ్లు విరగ్గొట్టి మూల కూర్చోబెట్టినా ఇంకా బుద్ధి రాకుంటే ఎలా అని చురకలు వేశారు.

నా రాజీనామకు కారణమైన అంశాలపై విమర్శనాత్మకంగా చర్చించండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సీపీఎం పార్టీలో 40 సం.లు నిబద్ధతతో పనిచేసినప్పటికీ పార్టీ అనుసరిస్తున్న రాజకీయ విధానాలు, నిర్మాణ పద్ధతులు తప్పుగా ఉన్నాయని తనకు నచ్చటం లేదని, అసలు పార్టీ కార్యక్రమమే కాలం చెల్లిన నిర్ధారణల మీద ఆధారపడి ఉన్నదని చెప్పి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే ఆమోదించే ఆనవాయితీ, ప్రజాస్వామ్య విధానంగా సిపిఎంలో లేదు గనుకనే తనను పార్టీ నుండి బహిష్కరించారు అని సీపీఎం మాజీ నాయకులు ఆర్.రఘు తెలిపారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీనామా ఇచ్చేవరకు నిబద్ధత కలిగిన వాడిని రాజీనామా ఇచ్చిన మరుక్షణం నుండి విచ్ఛిన్నకుడిగా పదవులను అడ్డంపెట్టుకుని పార్టీని నష్టపరిచేవాడుగా తనను చిత్రీకరించారన్నారు. రాజీనామా చేసిన తరువాత బహిష్కరించినట్లు ప్రకటించారు. రాజీనామా చేసిన విషయాన్ని కూడా ఉద్దేశ పూర్వకంగానే దాచి పెట్టారన్నారు. ఇప్పుడు నాకే కాదు.. భవిష్యత్తులో మరెవరికైనా పార్టీ విధానం నచ్చలేదు కాబట్టి వైదొలుగుతానని కోరితే అనుమతించడం పార్టీకి ఆ వ్యక్తులకు కూడా గౌరవంగా ఉంటుందన్నారు. అందువలన నా బహిష్క రణ గురించి కాకుండా నేను రాజీనామకు కారణమైన అంశాలపై విమర్శనాత్మకంగా చర్చించవలసిందిగా పార్టీ లోపల ఉన్న కామ్రేడ్సని, వామపక్ష శ్రేయోభిలాషుల్ని కోరుతున్నా అన్నారు. పార్టీ అగ్రనాయకత్వం అవలంభి స్తున్న మార్క్సి స్టేతర రివిజినిస్టు విధానాల వలన పార్టీ తీవ్రంగా తిరిగి కోలుకోలేనంత బలహీన పడిపోయి ందని ఇక పార్టీ కార్యక్రమం పై నేను చేసిన విమర్శ ఈరోజు కాకపోతే రేపైనా పార్టీ ఆలోచించాల్సిన సమయం అసన్నమైందన్నారు.లేని ఫ్యూడల్ భూస్వామ్యం గురించి ఊహాజనితమైన, చాలా కాలంగా శీతల కేంద్రంలో నాయకత్వం పదిల పరిచిన పార్టీ కార్యక్రమాన్ని అరకొరగా నామీద దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. పార్టీలో ఉన్న వారిలో ఎక్కువ మందికి అసలు పార్ట వ్యూహం ఒకటి ఉందనే విషయం తెలియదు. నాయకత్వం నాలాంటి వారి మీద ఏ నెపం మోపిన అర్థం చేసుకోలేరు కాబట్టి వారిని నమ్మించ వచ్చని భావిస్తు న్నారన్నారు. 2015లో విశాఖపట్నం మహాసభలో 25 ఏళ్లలో ఎన్నికల పొత్తులు పెట్టుకోవడం వల్ల నష్టపోయాం అని నిర్ధారణకు వచ్చామన్నారు. ఏదో ఒక పార్టీతో సర్దుబాబు లేకపోతే ఉండలేము అనే స్థాయికి కేంద్ర నాయకత్వం వొచ్చింది. ఎన్నికల్లో లాలూచీ పడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాదు. సోషల్ డెమొక్రటిక్ పార్టీగా సీపీఎం దిగజారిపో యింద న్నారు. నాకు సీపీఎంతో ఎటువంటి సంబంధం లేదన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్టౌన్ ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ ఆధ్వర్యంలో ఆదివారం వివంత హెూటల్ లో మెగా లోన్ మేళా నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్ తెలిపారు. లోన్ల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియ జేశారు. విజయవాడ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. బందర్ రోడ్ లోని ఒక హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెగా లోన్ మేళా కు సంబంధించిన పోస్టర్ను నిర్వాహకులు ఆవిష్కరించారు. రోటరీ క్లబ్ విజయవాడ అధ్యక్షులు గుడిపాటి కిషోర్, లోన్ మేళా ప్రోగ్రాం చైర్మన్ సతీష్ కుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజాభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలు లోన్లు విషయంలో బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి లోన్లు పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మెగా లోన్ నేల నిర్వహిస్తు న్నట్లు తెలియజేశారు. ఈనెల 18వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బందర్ రోడ్ లోని హెూటల్ వివంతలో లోన్ మేల జరగనున్నట్లు వివరించారు. 25 బ్యాంకులకు సంబంధించిన ప్రతినిధులు లోన్ మేళాలో పాల్గొంటారని చెప్పారు. హౌసింగ్ బిజినెస్ మార్టిగేజ్ లోన్స్ మిషనరీ లోన్స్ ఎడ్యుకేషనల్ లోన్స్ ఎంఎస్ఎమ్ఈ లోన్స్ కు సంబంధించిన వివరాలను లోన్ మేళాలో ప్రజలు తెలుసుకోగల రని వారు తెలిపారు. విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిట్టం ప్రతినిధులు సుందర్ రెడ్డి బత్తుల త్రినాథ్ నండూరి పాల్గొన్నారు.

శని త్రయోదశి

విశాలాంధ్ర అవనిగడ్డ : త్రయోదశి శనివారం నాడు వస్తే ఆ రోజు శని త్రయోదశిగా పిలుస్తారు. శనివారం శ్రీ మహా విష్ణువుకు ప్రీతిపాత్రమైన రోజు త్రయోదశి పరమేశ్వరునికి ఇష్టమైన రోజు. అందుకనే త్రయోదశి శనివారం నాడు వస్తే శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన రోజు అని పెద్దలు పేర్కొంటారు. శని జన్మించిన తిథి కూడా త్రయోదశే. అందకనే శని త్రయోదశికి విశిష్ఠత ఏర్పడింది. ఈ రోజున శనీశ్వరునికి ప్రత్యకమైన పూజలు చేస్తే శని దోషాలపై ఏలినాటి శని అష్టమ శని తదితర దోషాల నుంచి విముక్తి లభిస్తుందని పెద్దలు చెబుతుంటారు. శనివారం నాడు శ్రీ మహాలక్ష్మీ నారాయణుడు అశ్వర్థామ వృక్షంపై ఉంటారని పురాణాలు పేర్కొంటున్నాయి. అందుకనే ఆ రోజున అశ్వర్థామ వృక్ష సందర్శన, ప్రదక్షణ, శని త్రయోదశి రోజున సూర్యోదయానికి ముందే సాన్నం చేసి, నువ్వుల నూనెతో అభిషేకం చేసి కాకికి నైవేద్యం పెట్టాలి. నల్ల నువ్వులు, నువ్వుల నూనె, నల్లని వస్త్రువులు ఉంచి దానం చేయాలి. శని బాధలు తీరేందుకు దశరథ కృత శని సోత్రం, ఇలా నీలాంజనం, సమభాసం, రవిపుత్రం, యమగ్రజం, ఛాయామార్తాండా, సంభూతం తం నమామి ఛనేశ్వరం సోత్రం చేయాలి

శని త్రయోదశి కేవలం శని దేవుడికే ఆరాధన కాదు : భారతీయులు కర్మ సిద్దాంతాన్ని బలంగా నమ్ముతారు. ముఖ్యంగా హిందువులకు కర్మ సిద్దాంతంపై నమ్మకం ఎక్కువ. దీని ప్రకారం మనిషి చేసే కర్మలకు ప్రతిఫలం అనుభవించి తీరాలి. మంచి కర్మలకు మంచి ప్రతిఫలం, చెడు కర్మలకు చెడు ప్రతిఫలం అనుభవించి తీరాలి. ఈ బాధ్యతలను శనీశ్వరుడికి పరమేశ్వరుడు అప్పగించారు. అందుకే ఆయనను కర్మఫలదాత అంటారు. ఒడిదుడుకులు ఎదురైనప్పుడే జీవితం విలువ గురించి తెలుస్తుంది. మనిషికి అప్పుడప్పుడు మెట్టికాయలు వేస్తూ లోపాలను సరిదిద్దే శనిదేవుడు ప్రాణాలతో ఉన్నప్పుడు వారి పాపాలకు తగిన ప్రాయచిత్తాన్ని కల్గిస్తాడు. సూర్య భగవానుడు ఛాయ సంతానమే శని దేవుడు. అందుకే ఆయనను సూర్య పుత్రుడు అని, ఛాయ సుతుడు అని అంటారు. నవగ్రహాల్లో కీలకమైన శని జాతక చక్రంలోని ఒక్కోక రాశిలో సుమారు రెండున్నర సంవత్సరాలు సంచరిస్తాడు. అంటే రాశి చక్రం ఒక సారి ప్రయాణానికి దాదాపు 30 సంవత్సరాలు పడుతుంది. నిదానంగా సంచరిస్తాడు కాబట్టి శనికి మందగమనుడు అనే పేరు ఉంది. రాశి చక్రంలో ఆయన ఉండే స్థానాన్ని బట్టి ఫలితాలు కూడా ఉంటాయి. జాతక రీత్య శని ప్రభావం అధికంగా ఉన్నప్పుడు తమకు తక్కువ శ్రమ కల్గించాని శనీశ్వరుడిని వేడుకుంటారు. అందుకోసమే నవగ్రహాలు ఉండే ఆలయాన్ని దర్శిస్తారు. ఇక త్రయోదశి తిథి వచ్చే శనివారం నాడు ఆయనను పూజిస్తే మరింత త్వరగా ఉపసమనం కల్గిస్తాడని నమ్మకం. అయితే శనిత్రయోదశికి ఎంతో విశిష్ఠత ఉంది. శనివారం శని భగవానుడికి అటు విష్ణుమూర్తికి ప్రీతికరమైన రోజు కాగా త్రయోదశి శివునికి ఇష్టమైన తిథి. స్థితి, లయ కారుల ఇద్దరికి ఇష్ఠమైన రోజుగా శని త్రయోదశి స్థిరపడింది. దీని ప్రాముఖ్యతను మరింత వివరించేలా ఒక పురాణ కథ కూడా ప్రచారంలో ఉంది.

ఆఫ్రికాలో వ్యాపార అవకాశాలపై సదస్సు

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్), ఎరైజ్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ ప్లాట్‌ఫామ్స్ సహకారంతో ఈనెల 14న ఎరైజ్ లో వ్యాపార అవకాశాలపై ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. నగరంలోని నోవొటెల్ హోటల్లో జరిగిన ఈ సదస్సు, ఆఫ్రికాలోని అవకాశాలతో భారతీయ వ్యాపారాలను అనుసంధానం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆఫ్రికా అందించే లాభదాయక అవకాశాలను అన్వేషించడానికి 80 కంటే ఎక్కువ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆఫ్రికా, ఇతర దేశాలలో అందుబాటులో ఉన్న విభిన్న వ్యాపార, పెట్టుబడి అవకాశాలపై సమాచారం, ఈ ప్రాంతం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యత, ఆర్థిక సామర్థ్యాన్ని వెల్లడించారు. ఆఫ్రికాలో వ్యాపార కార్యక్రమాలు నిర్వహించటం వల్ల కలిగే ప్రయోజనాలు, అంతర్జాతీయ మార్కెట్‌లలో తమ వ్యాపార సామర్థ్యాన్ని ఎలా పెంచుకోవాలో నిపుణులు వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీ అండ్ టిజి బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ ఎకె ప్రమోద్ కుమార్ కె, బెనిన్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ హితేష్ నాగరాజయ్య, అసోచామ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్ హెడ్ మచ్చా దినేష్ పాల్గొని ప్రసంగించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ విద్యాధరపుంలోని బెజవాడ రాజారావు హైస్కూల్ కరెస్పాండెంట్ బెజవాడ రాజారావును పూర్వ విద్యార్థులు కలిసి ఘనంగా సత్కరించారు. 1971-72 సంవత్సరంలో శ్రీ తేలప్రోలు రాజాహైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు తమ గురువు బెజవాడ రాజారావును మర్యాద పూర్వకంగా కలిశారు. వారు తమ జీవితంలో సాధించిన విషయాలను గురువుకు వివరించారు. కే.సత్యనారాయణ మంగళగినిలో భవానీ స్పెషాలిటీ హాస్పటల్‌లో స్థాపించారు. బీఎస్ఆర్.చంద్రశేఖర్ రెడ్డి అగ్నిమాపక శాఖలో అధికారిగానూ, నాగేశ్వరరావు బెంగుళూరులో పారిశ్రామికవేత్తగా, కిషోర్ బంగారం వ్యాపారం, మణి రోషన్ ఐఓబీ బ్యాంక్ అధికారి, మాజేటి రామ్ ప్రసాద్ బంగారం వ్యాపారం, రామారావు గాయకుడిగా తమ జీవితాల్లో స్థరపడ్డారని తెలియజేశారు. వారికి విద్య బోధన నేర్పిన గురువు బెజవాడ రాజారావును పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

ఘనంగా కన్నయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య) జన్మదిన వేడుకలను జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆద్వర్యంలో శనివారం రాజమోహన్‌రావు భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మండలి బుద్ధప్రసాద్- విజయలక్ష్మీ దంపతులు, ఎం.ఎల్.ఎ తనయుడు మండలి వెంకట్రామ్ కన్నయ్యను దుసాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు జనసేన, టిడిపి నేతలు రాజమోహన్‌రావుకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బచ్చు రఘునాథ్, యలవర్తి ఆది, ఆర్యవైశ్య నేతలు, పెద్దలు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాలకు చేయూత

విశాలాంధ్ర-ఘంటసాల: బడుగు బలహీన వర్గాలకు జై వాహిని ఫౌండేషన్ చేయూతనివ్వడం అభినందనీయమని సూరపనేని వారి పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొక్కినెల కృష్ణ తెలిపారు మండలం పరిధిలో సూరపునేని వారి పాలెం నందు జై వాహిని ఫౌండేషన్ ఫౌండర్ జయప్రద ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్ పిల్లలకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ ఈపూరి జయప్రద మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలకు చేయూత అందించడమే ఈ పౌండేషన్ లక్ష్యమని రానున్న కాలాల్లో మరింత పిల్లలకు విద్య వైద్య ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ చూపుతామని చిన్న పిల్లలకు అనాథ పిల్లలకు తోడుగా నిలబడతామనన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ భోగి నెల కృష్ణ మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మన మధ్యకు రావడం చాలా సంతోష్దయకమన్నారు ఈపూరి వెంకటేశ్వరరావు, కుంపటి కోటేశ్వరరావు ఈపూరి జోషి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మల్టీ మోడల్ లెర్నింగ్‌తో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని పాఠశాల విద్య యొక్క ప్రస్తుత స్థితిని విశ్లేషించే 'ది పల్స్ ఆఫ్ స్కూల్ లీడర్స్ సర్వే' అనే కొత్త అధ్యయనాన్ని, భారతదేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ లీడ్ గ్రూప్ విడుదల చేసింది. ఈ అధ్యయనం ప్రకారం, తమ విద్యార్థులకు మల్టీ మోడల్ విద్యను అందించే పాఠశాలలు పాఠ్యపుస్తకాల వంటి సాంప్రదాయ రూపాలను మాత్రమే ఉపయోగించే పాఠశాలల కంటే మిన్నగా ఫలితాలను సాధించాయి. చాలా పాఠశాలలు భావనాత్మక అంశాల పట్ల అవగాహన, మొత్తం నాణ్యతపై తమను తాము ఉన్నతంగా రేట్ చేసుకున్నప్పటికీ, విద్యార్థుల విశ్వాస స్థాయి, ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాల్లో మాత్రం అంతరాలు కనిపించాయి. అంతేకాకుండా, సరైన అభ్యాస మౌలిక సదుపాయాలు లేకపోవటం, విద్యార్థుల్లో తక్కువ అభ్యాస ఫలితాలు వంటివి రాష్ట్రంలోని పాఠశాలలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సవాళ్లుగాకనిపిస్తున్నాయి. పాఠ్యపుస్తకాలు వంటి సాంప్రదాయ రూపాలపై ఆధారపడే పాఠశాలల పనితీరు పరంగా సర్వే స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపుతుంది.

చిరంజీవి యువత కమిటీ నియామకం

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గ చిరంజీవి యువత నూతన అధ్యక్షునిగా సిద్దినేని అశోక్ నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాల గౌరవ అధ్యక్షులు కొణిదల నాగేంద్రబాబు, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆదేశాల ప్రకారం నియోజకవర్గ టౌన్ మరియు మండలాల చిరంజీవి యువత నూతన అధ్యక్షులను ఖరారు చేశారు. అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఎల్ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వుల్లో సిద్దినేని ఫౌండేషన్ అధినేత సిద్దినేని అశోక్ నాయుడు ఎన్నికైనట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సయ్యద్ నూర్జహాన్ దంపతులకు ఆహ్వానం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులకు ఎర్రకోట వేడుకలకు పెనుగంచిప్రోలు మండల వాస్తవ్యులకు ఆహ్వానం కేంద్ర ప్రభుత్వంలో వివిధ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదర్శంగా నిలిచినందుకు పలువురు లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రానికి చెందిన 15 మంది లబ్ధిదారులను ఎర్రకోటలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది. అందులో భాగముగా పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామం నుంచి సయ్యద్ నూర్జహాన్ దంపతులను అంగన్వాడీ ఐసీడీఎస్ పోషహార కిట్స్ లబ్ధిదారులుగా ఎంపీడీఓ శ్రీ సాయిహర్ష ఎంపిక చేయడం జరిగింది. ఎర్రకోట స్వాతంత్ర దినోత్స వ వేడుకలకు ఎంపికైన లబ్ధిదారులు హాజరు అవ్వడం జరిగింది. వీరికి ఢిల్లీలోని నీతి ఆయోగ్ సంస్థ పర్యవేక్షణలో అన్ని వసతులు కల్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం పట్ల సయ్యద్ నూర్జహాన్ దంపతులకు తన స్పందనను తెలియజేస్తూ ఎర్రకోట వేడుకలలో కేంద్ర ప్రభుత్వ లబ్ధి దారులను కూడా భాగస్వామ్యం చేయడం ఒక చారిత్రక నిర్ణయం అన్నారు. పెనుగంచిప్రోలు మండలం నుంచి తమను ఎంపిక చేసినందుకు ఎంపీడీఓ శ్రీ సాయి హర్ష కి, ఏబీపీ కోఆర్డినేటర్ మోహన్ సందీప్ కి, సీడీపీఓ లక్ష్మి భార్గవి మరియు ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉషారాణికి అనిగండ్లపాడు గ్రామ అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి కి ధన్యవాదములు తెలియజేసారు. నీతి ఆయోగ్ సంస్థ తమకు ఢిల్లీలో అన్ని వసతులు కల్పించిందన్నారు.

దసరాకి నవ హారతులు సిద్ధం చేస్తున్నాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పవిత్ర సంగమం వద్ద నవహారతులు ఇచ్చేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్ర సంగమం వద్ద కృష్ణా, గోదావరిలకు నవ హారతులను ఇచ్చేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పవిత్ర సంగమం వద్ద నవ హారతుల కార్యక్రమాన్ని పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. పవిత్ర సంగమం ప్రాంతం అభివృద్ధి చేయడానికి అన్ని శాఖల సహకారం తీసుకుంటున్నామన్నారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ అధికారులు, ఇరిగేషన్, సీఆర్డీఏ, ఆర్ అండ్ బీ, ట్రాన్స్ కో, పోలీస్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం నుండి పవిత్ర సంగమం వరకు సుమారు 1.7 కిలో మీటర్ల ప్రధాన రహదారిని అభివృద్ధి చేయడంతో భవిష్యత్‌లో రోడ్డు దెబ్బతినకుండా కాలవగట్టను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్, యాత్రికుల భద్రత వంటి అంశాలపై ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు, దేవస్థానం ఇఇ ఎల్.రమ, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్యకీర్తన, సీఆర్డీఏ సీఈ శివప్రసాద్‌రాజు, ఏపీసీపీడీసీఎల్ ఈఈ శ్రీనివాసరావు, ఆ అండ్ బీ ఎస్‌ఈ విజయశ్రీ, మత్స్యశాఖ జిల్లా అధికారి పెద్దిబాబు, మత్స్య శాఖ ఎఫ్‌డీఓ అలేఖ్య పాల్గొన్నారు.

ఓక్స్ ఓవర్సీస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ 2024

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: విజయవాడ లో గల ఓక్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ 2024 ను నగరంలోని ఒక హోటల్లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కాంక్లేవ్ కి విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇలాంటి కాంక్లేవ్ చేస్తున్నందుకు ఓక్స్ ఓవర్సీస్ వారిని అభినందించారు. దాదాపు 400 యూనివర్సిటీ ప్రతినిధులు వివిధ దేశాలనుండి వచ్చారు. దాదాపుగా 400 స్టూడెంట్స్ మరియు వారి తల్లి తండ్రులులి వచ్చి యూనివర్సిటీ డెలిగేట్స్ ని కలిసి వారికి వున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అలాగే అబ్రాడ్ ఎడ్యుకేషన్ లో 16 ఏళ్ల అనుభవం వున్న ఓక్స్ ఓవర్సీస్ వారు అర్హులైన పిల్లలకు వారి తల్లి తండ్రులకు అప్లికేషన్ ప్రాసెస్, అడ్మిషన్స్, ఫండ్స్, లోన్స్, వీసా ప్రాసెస్, వీటి తో పాటు కెనడా ఇమ్మిగ్రేషన్, జాబ్ సెర్చ్ వీసా, డిపెండెంట్ వీసా గురించి పూర్తి అవగాహన కల్పించారు. సమాచారం కోసం డైరెక్టర్ మలిరెడ్డి శ్రీనివాస్ (9966166659) సంప్రదించవచ్చున్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయ అందించిన దేవాంగ యూత్

విశాలాంధ్ర-పెడన: దేవాంగ యూత్ సేవా సమితి సేవా కార్యక్రమాల్లో భాగంగా పెడన పట్టణ పదవ వార్డులో రాజీవ్ నగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న కుర్మా ఆంజనేయులు కుమార్తె సాత్విక పదవ తరగతి ఫలితాల్లో 572 మార్కులతో బట్ట జ్ఞానకోటయ్య హై స్కూల్ టాపర్ నిలిచి ఇడుపులపాయలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిబుల్ ఐటీ) కళాశాలలో సీటు సాధించింది. తండ్రి అద్దె ఇంట్లో ఉంటూ చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఈ పరిస్థితిలో విద్యార్థినికి ఏదైనా సహాయం అందించాలని దేవాంగ యూత్ సేవా సమితిని కోరారు. ఈ నేపథ్యంలో సభ్యులు ఈ విషయాన్ని దేవాంగ యూత్ సేవాసమితి దేవల మహర్షి దేవాంగ యూత్ అనే వాట్సాప్ గ్రూపులలో విషయాన్ని తెలియపరచక అందులోని సభ్యులు కొంతమంది స్వచ్ఛందంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. వీటి ద్వారా సేకరించిన మొత్తం 28,634 రూపాయలను శనివారం రాజీవ్ నగర్ కాలనీలోని బాలిక ఇంటికి వెళ్లి సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించారు. సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సేవ సమితి సభ్యులు వుటుకూరి సుధీర్ కుమార్ పుచ్చల సుబ్రమణ్యం పేరు శెట్టి నాగ రవి యర్ర సుబ్రహ్మణ్యేశ్వరరావ్ కాలనీ స్థానికులు కుర్మా గిరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కూచిపూడి : ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మువ్వ మండలంలోని కాజ రైతు భరోసా కేంద్రంలో శనివారం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం, ఆయుర్వేద అవగాహన సదస్సుకువిశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 158 మందికి పైగా రోగులు పరీక్షలు చేయించుకుని మందులను తీసుకున్నారు.. విజయవాడకు చెందిన సి సి ఆర్ ఏ ఎస్ వైద్య నిపుణులు డాక్టర్ ఏ. జె .వి. సాయి ప్రసాద్, కాజ ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ ఎం భాగ్యలక్ష్మిలు ఈ శిబిరంలోనిర్వహించిన పరీక్షల్లో హిమగ్లోబిన్, బిపి, షుగర్, తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలోసర్పంచ్ కొడాలి భవాని, ఉప సర్పంచ్ మండా శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పేకేటి వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ తాతా నారాయణరావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ శ్రీనివాసరావు, యార్లగడ్డ రాంచంద్ తదితరగ్రామస్తులు. పాల్గొన్నారు. ఈ శిబిరానికి కాజ, పెద్దారాయుడు తోట, కోళ్ల పాలెం,రాచర్లపాలెం, కళాయిగుంట,మండపాలెం తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చారు.

అక్రమ పొగాకు వ్యాపారం నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ భారతదేశ అనుబంధ సంస్థ, ఐపీఎం ఇండియా, భారతదేశ ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు, వినియోగదారులను రక్షించేందుకు అక్రమ పొగాకు వ్యాపార నిరోధానికి తన నిబద్ధతను బలపరుస్తుంది. అక్రమ పొగాకు వ్యాపారం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఐపీఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవనీల్ కర్ మాట్లాడుతూ, "అక్రమ వ్యాపారాన్ని నిర్మూలించేందుకు కార్యాచరణ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడం అనేది మా ప్రయత్నాల్లో అంతర్భాగంగా కొనసాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా, అక్రమ వ్యాపారాన్ని నిరోధించేందుకు పీఎంఐ వ్యూహం ఐదు కీలకమైన రంగాలపై దృష్టి సారిస్తుంది. భారతదేశంలో, అక్రమ పొగాకు వ్యాపారం గురించి అవగాహన కల్పించేందుకు, అవగాహన కల్పించేం దుకు చట్టాలను జారీ చేసే సంస్థలతో కలిసి పని చేసేందుకు మేము సమానంగా పెట్టుబడి పెట్టాము. ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగం, పౌర సమాజం సమగ్ర విధానం ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలు వాణిజ్యాన్ని ఎదుర్కోవడంలో సహాయపడతాయి" అని పేర్కొన్నారు.

అమ్రితసాయిలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయవాడ లయన్స్ డిస్ట్రిక్ట్ 316 డి బ్లడ్ సెంటర్ వారి సౌజన్యం తో "మెగా రక్త దాన శిబిరం" ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రెటరీ & కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. అమ్రిత సాయి యన్.యస్.యస్ యూనిట్ ఆధ్వర్యంలో, లయన్స్ డిస్ట్రిక్ట్ క్లబ్ గవర్నర్ శంకర్ గుప్తా ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరాన్ని సెక్రెటరీ & కరస్పాండెంట్ శ్రీ కె.రామ్మోహనరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయం లో రక్తం దొరకక పోవటం వల్ల చాలా మరణాలు సంభవిస్తున్నాయని,వీటిని ఆపాలంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విద్యార్థులని కోరారు. అమ్రిత సాయి విద్యార్థులు చదువుతో పాటు ఇటు వంటి సేవా కార్యక్ర మాలలో పాల్గొని సమాజం పట్ల తమ వంతు భాధ్యత చూపించటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ యమ్.శశిధర్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరు 3 నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చునని, దీని వలన మీరు ఆరోగ్యం గా ఉండడమే కాకుండా, రక్తం అవసరమైన వారికి జీవితాన్ని ఇచ్చిన వారు అవుతారని తెలియ చేసారు. ఈ శిబిరం లో మొత్తం 112 యూనిట్ల రక్తాన్ని సేకరించారు ఈ రక్త దాన శిబిరం లో అమ్రిత సాయి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు యన్.యస్.యస్ కో ఆర్డి నేటర్ పి శ్రీనివాస రావు, ప్రోగ్రాం ఆఫీసర్ బి. సాయి రామ కృష్ణ మరియు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

మండలంలో సాంఘీక సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థకు చేరాయి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండలంలో సాంఘీక సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కూడా పూర్తి స్థాయిలో కల్పించలేకపోతున్నారు. సాంఘీక సంక్షేమ వసతి గృహంలో భవనాలు శిథిల వస్థకు చేరడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ అదే భవనంలోనే జీవనం కొనసాగి స్తున్నారు. వసతి గృహం వంట గది పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వేరే గత్యంతరం లేక వంటపని అక్కడే ముగిస్తు న్నారు. విద్యార్థులకు భోజనం చేసే గదులు సైతం పెచ్చులు ఊడి పోయి ఇనుప సువ్వలు కనిపిస్తూ విద్యార్థు లను భవనాలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. సాంఘీక సంక్షేమ వసతి గృహం (స్పెషల్)లో మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరగా తలుపులు సైతం ఊడిపోయి దర్శనం ఇస్తున్నాయి. భవనం కూడా శిథిలావస్థకు చేరుతుందనే చెప్పవచ్చు. ఈ భవనంలో కూడా పెచ్చులు ఊడిపోయి ఇనుప సువ్వలు బయటకు వచ్చి ఏ క్షణాన కూలుతుందో కూడా తెలియని పరిస్థితిలో విద్యార్థులు తప్పనిసరి పరిస్థితులలో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. బాలికల వసతి గృహం సైతం మరమత్తులకు సిద్ధం అయ్యింది.